SCAN ME

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 26 | సోమవారం, 15 జూన్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 26 | MONDAY, JUNE 15, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## చుక్క రక్తం.. ఒక జీవితానికి వెలుగు

• గవర్నర్ శివప్రతాప్ శుక్లా • జూపల్లి ఓఎస్డీకి హయ్యెస్ట్ బ్లడ్ డోనర్ మోటివేటర్ అవార్డు

2



### వర్షాల సమయంలో అలసత్వం వహిస్తే

# వేటు తప్పదు!

• ఈ నెల 9నాటి నిర్లక్ష్యానికి ఇప్పటికే సస్పెండ్ చేయాలి • అధికారులపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం • పనిచేయాలి కదా.. మరీ ఇంత నిర్లక్ష్యమా! • కుర్చీలోనే కూర్చుంటాం.. కదలం అంటే ఎలా? • రోడ్లపై నీళ్లు నిలవకుండా ఉండేందుకు రెండేళ్లుగా చేసిన కృషిని ఒక్క వర్షానికే వృథా చేశారు • ఆ సమయంలో ఒక్క అధికారైనా రోడ్డుపై ఉన్నారా? • మళ్లీ ఇలాంటివి జరగొద్దు.. అప్రమత్తంగా ఉండాలి • అధికారులు, పోలీసులు అంతా రోడ్లపై ఉండాల్సిందే • అవసరమైతే నేనూ రోడ్డుపైకి వస్తా: సీఎం రేవంత్‌రెడ్డి • వర్ష సన్నద్ధతపై అధికారులతో సీఎం సమీక్ష • నేడు విద్యాశాఖపై మీడియా సమావేశం

"మొన్న వర్షం కురిసిన రోజు ఒక్క సీనియర్ అధికారైనా రోడ్డు పైన ఉన్నారా? జూన్ 9న మీ నిర్లక్ష్యానికి ఇప్పటికే మిమ్మల్ని సస్పెండ్ చేయాలి. ఈ సారి సహించను.. సస్పెండ్ చేస్తా. కొంచెమైనా బాధ్యతగా పనిచేయాలి కదా! కుర్చీలోనే కూర్చుంటాం.. కదలం అంటే ఎలా? మరీ ఇంత నిర్లక్ష్యమా? వర్షాలు కురిసిన సమయంలో రోడ్లపై నీళ్లు నిలవకుండా, ట్రాఫిక్‌జామ్ కాకుండా ఉండేలా పకడ్బందీ ఏర్పాట్లు చేశాం. కానీ, మీ అలసత్వం, నిర్లక్ష్యం వల్ల ఒక్క వర్షంతో రెండేళ్ల కష్టం వృథా అయింది. మరోసారి ఇలాంటివి జరిగితే సహించేది లేదు. ఎంత పెద్దవారైనా సరే కఠిన చర్యలు తీసుకుంటా"

– ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జూన్ 14 (వార్త వేదిక సూర్య): వర్షాల సమయంలో అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అలసత్వంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నెల 9న వర్షం కురిసిన రోజు నగరంలో ఏర్పడ్డ ట్రాఫిక్‌జామ్‌తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, అందుకు అధికారుల అలసత్వమే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి అలా జరిగితే సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. వర్షాకాల సన్నద్ధతపై ఆదివారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ లోని బోధి పెవిలియన్‌లో ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జూన్ 9న కోర్ అర్బన్ రీజియన్‌లో వర్షం కారణంగా ఏర్పడిన పరిస్థితులపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "మొన్న వర్షం కురిసిన రోజు ఒక్క సీనియర్ అధికారైనా రోడ్డు పైన ఉన్నారా? జూన్ 9న మీ నిర్లక్ష్యానికి ఇప్పటికే మిమ్మల్ని సస్పెండ్ చేయాలి. ఈ సారి సహించను.. సస్పెండ్ చేస్తా. కొంచెమైనా బాధ్యతగా పనిచేయాలి కదా! కుర్చీలోనే కూర్చుంటాం.. కదలం అంటే ఎలా? మరీ ఇంత నిర్లక్ష్యమా? వర్షాలు కురిసిన సమయంలో రోడ్లపై నీళ్లు నిలవకుండా, ట్రాఫిక్‌జామ్ కాకుండా ఉండేలా పకడ్బందీ ఏర్పాట్లు చేశాం. కానీ, మీ అలసత్వం, నిర్లక్ష్యం వల్ల ఒక్క వర్షంతో రెండేళ్ల కష్టం వృథా అయింది. మరోసారి ఇలాంటివి జరిగితే సహించేది లేదు. ఎంత పెద్దవారైనా సరే కఠిన చర్యలు తీసుకుంటా" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాల సమయంలో రాష్ట్ర స్థాయి అధికారుల నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకు అంతా రోడ్లపై ఉండాల్సిందేనని, అవసరమైతే తాను కూడా రోడ్లపైకి వస్తానని అన్నారు. ఈ నెల 9న వర్షంపై వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినప్పటికీ మునిసిపల్, పోలీసు, ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తం కాలేదని ముఖ్యమంత్రి అసహనం వ్యక్తం చేశారు. వర్షాల సన్నద్ధతపై ఈ నెల 1న సమీక్ష నిర్వహించి స్వయంగా అనేక సూచనలు చేశానని, అయినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వర్షం సమయంలో మునిసిపల్, పోలీసు అధికారుల మధ్య సమన్వయం మిగతా 2లో..

## 18 నుంచి 20 వరకు భారీ వర్షాలు

• యెల్లో అలెర్ట్ జారీ • హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటన

హైదరాబాద్, జూన్ 14 (వార్త వేదిక సూర్య): తెలంగాణలో ఈనెల 18నుంచి 20 తేదీల్లో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆ మూడు రోజులకు యెల్లో అలెర్ట్ కూడా జారీ చేసింది. ఈ నెల 18న రాష్ట్రంలోని రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. సోమ, మంగళవారాల్లో పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి జిల్లాల్లో సోమవారం వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షం దంచికొట్టింది. సంగారెడ్డి జిల్లా కొండాపూర్‌లో అత్యధికంగా 12, గద్వాల జిల్లా కాలూర్ తిమ్మనదొడ్డిలో 9, వికారాబాద్ జిల్లా పూడూరులో 8.9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా 375 మండలాల్లో వర్షం కురిసినట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది.

### భారత్-ఫ్రాన్స్ వాణిజ్యం

# ఐదేళ్లలో డబుల్

• పారిస్ విమానాశ్రయం, నీస్‌లో భారత యూపీఐ సేవలు
• భారత్, ఫ్రాన్స్ ద్వైపాక్షిక చర్చల్లో కీలక నిర్ణయాలు



నీస్(ఫ్రాన్స్), జూన్ 14: భారత్, ఫ్రాన్స్ మధ్య ఏటా జరుగుతున్న వాణిజ్యాన్ని ఐదేళ్లలో రెట్టింపు చేయాలని ఇరుదేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ప్రస్తుతం 16 బిలియన్ యూఎస్ డాలర్లుగా ఉన్న ఈ వాణిజ్యం విలువను ఐదేళ్లలో 32 బిలియన్ యూఎస్ డాలర్లకు చేర్చాలని నిర్ణయించాయి. అలాగే, ఆవిష్కరణల ప్రణాళిక(ఇన్నోవేషన్ రోడ్ మ్యాప్), కృత్రిమ మేధ(ఏఐ) సాయంతో ముఖ్యమైన రంగాల్లో సంబంధాలు, సహకారాన్ని పెంపొందించుకునేలా ఓ కార్యాచరణ రూపకల్పనకు ముందుకొచ్చాయి. ప్రధాని మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ మధ్య ఆదివారం జరిగిన ద్వైపాక్షిక చర్చల్లో ఇరుదేశాలు వివిధ రంగాలకు సంబంధించి 13 కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. హైస్పీడ్ రైల్వే సెక్టార్ అంశంలో పరస్పర సహకారం, క్లాసిఫైడ్ డేటా రక్షణకు భద్రతా వ్యవస్థ, పారిస్ విమానాశ్రయం, నీస్ నగరాల్లో భారత్‌కు చెందిన యూపీఐ సేవలు అందుబాటులోకి తేవడం ఇందులో ముఖ్యమైనవి. వీటితో పాటు ఫ్రాన్స్ నుంచి రఫేల్ ఫైటర్ జెట్ల కొనుగోలు అంశంపై కూడా ఇరువురు నేతల మధ్య జరిగిందని విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. అయితే, రక్షణ రంగానికి సంబంధించిన ప్రాజెక్టుల అంశంలో ప్రధాని మోదీ మేక్ ఇన్ ఇండియా నినాదానికి అంతర్లీనంగా ప్రాధాన్యమిచ్చారని పేర్కొన్నారు. కాగా, ఏఐ గవర్నెన్స్, ఉమ్మడి పరిశోధనలు, ఆవిష్కరణలకు, సామర్థ్యం పెంపునకు సంబంధించి ఓ ఏఐ వర్కింగ్ గ్రూప్ ఏర్పాటుకు ఇరుదేశాలు అంగీకరించాయి. కాన్పూర్‌లో నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ స్కిల్లింగ్ ఇన్ ఏరోనాటిక్స్ అండ్ అలైడ్ సెక్టార్స్ అనే సంస్థ ఏర్పాటుకు కూడా ఇరుదేశాలు అంగీకారం తెలిపాయి. దాంతోపాటు అణు విద్యుత్ రంగంలో పరస్పర సహకారం, ఇందుకు సంబంధించిన ఉమ్మడి ప్రాజెక్టులోని కీలకమైన అంశాలపై ఇరుదేశాల నేతల మధ్య లోతైన చర్చ జరిగినట్టు విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. వచ్చే వారం నుంచే పారిస్‌లోని చార్లెస్ డీగుల్లే విమానాశ్రయంలో, నీస్‌లో యూపీఐ సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశముందని తెలిపారు. ఆవిష్కరణలు, డిజిటల్ స్పేస్ రంగాలకు చెందిన అంశాలపై ఇతర ఒప్పందాలు జరిగాయి. అలాగే, నైపుణ్యం కలిగిన విద్యార్థుల బదిలీ, విద్యార్హతల పరస్పర గుర్తింపు పైకూడా ఇరుదేశాల నేతల మధ్య చర్చ జరిగింది.

#### భారత్ డీఎన్ఏలోనే ఆవిష్కరణలు

భారతదేశం డీఎన్ఏలోనే ఆవిష్కరణ ఉందని, వైద్యం, యోగా, గణితం, సైన్స్ రంగాల్లో చేసిన ఆవిష్కరణలతో ప్రపంచ మానవాళికి భారత్ దిశానిర్దేశం మిగతా 2లో..

# విద్వేషరహిత భారతమే లక్ష్యం

• యువత నిర్భయంగా ముందుకు రావాలి
• తప్పు జరిగితే ప్రధాని అయినా జవాబు చెప్పాల్సిందే
• కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలో సోనమ్ వాంగ్ చుక్
• ధర్నాచౌక్ నిరసనలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న యువత
• కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్



హైదరాబాద్, జూన్ 14 (వార్త వేదిక సూర్య): భయం, విద్వేష రహిత భారతదేశ నిర్మాణానికి యువత ముందుకురావాలని ప్రముఖ పర్యావరణ వేత్త సోనమ్ వాంగ్ చుక్ పిలుపునిచ్చారు. 'మేరా భారత్ మహాన్' అనేది ఓ నినాదంగా మిగలకూడదని, మహత్తర భారతదేశాన్ని నిర్మించేందుకు యువత నిర్భయంగా ముందుకు రావాలని అన్నారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ధర్నాచౌక్‌లో ఆదివారం నిర్వహించిన శాంతియుత నిరసనలో సోనమ్ వాంగ్ చుక్ పాల్గొన్నారు. హైదరాబాద్ నలు మూలల నుంచే కాక జిల్లాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో వచ్చిన యువత ఈ నిరసనలో పాల్గొన్నారు. దీంతో ధర్నాచౌక్ 'జై భారత్', 'మేరా భారత్ మహాన్' నినాదాలతో దద్దరిల్లింది. ఈ నిరసనలో పాల్గొన్న యువతను ఉద్దేశించి సోనమ్ వాంగ్ చుక్ మాట్లాడుతూ... భయం, విద్వేష రహిత భారతదేశాన్ని నిర్మిద్దామని, అదే దేశాభివృద్ధికి నాంది అని పిలుపునిచ్చారు. ద్వేషాన్ని పక్కనబెట్టి అభివృద్ధి, ఐక్యతను భుజానికెత్తుకోవడం వల్లే సింగపూర్ వంటి దేశాలు పురోగతిని సాధించాయన్నారు. దేశ భవిష్యత్తు, విద్యావ్యవస్థలో సమూలమైన మార్పు కోసం ఐక్యంగా పోరాడాలని కోరారు. సీజేపీ అధికారం కోసం ఏర్పడిన రాజకీయ పార్టీ కాదని, అన్యాయాలు, అక్రమాలకు వ్యతిరేకంగా మిగతా 2లో..



## డిస్మిస్ అంటే ఉద్యోగిని రోడ్డున పడేయడమే

• తీవ్రమైన అక్రమాలకు పాల్పడితేనే ఉద్యోగం నుంచి తొలగించాలి: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, జూన్ 14: ఒక ఉద్యోగి తీవ్రమైన తప్పులు చేసినప్పుడు, అక్రమా లకు పాల్పడినప్పుడు మాత్రమే ఉద్యో గం నుంచి తొలగించడం సబబని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. డిస్మిస్ చేయడం అనేది ఒక ఉద్యోగి జీవితాన్ని రోడ్డున పడేసే అత్యంత కఠినమైన శిక్ష అని పేర్కొంది. తప్పు తీవ్రతతో పాటు సదరు ఉద్యోగి సుదీర్ఘ సర్వీసు, వయసు, సంస్థకు ఎలాంటి నష్టం వాటిల్లిందనే అంశాలను బేరీజు వేసుకున్నాకే నిర్ణయం తీసుకోవాలని సూచించింది. విచారణ పెండింగ్‌లో ఉన్న కాలంలో విధించే సస్పెన్షన్‌ను.. డిస్మిసల్‌తో పాటు మిగతా 2లో..



## విల్లు వీరుడికి తొలి స్వర్ణం

• తెలుగు ఆర్చర్ ధీరజ్‌కు వ్యక్తిగత విభాగంలో స్వర్ణం • మిక్స్‌డ్‌లోనూ పసిడితో 'గోల్డెన్ డబుల్' కైవసం
• ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్-3

2లో..



# నీకంత దమ్ము, ధైర్యం ఉందా?

• తెలంగాణ పొలిమేర నుంచి నన్ను తరిమికొడతావా? • సీఎం రేవంత్‌రెడ్డిపై ధ్వజమెత్తిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, జూన్ 14 (వార్త వేదిక సూర్య): 'నేను తెలంగాణలో తిరగకుండా అడ్డుకుంటావా? తెలంగాణ పొలిమేర నుంచి నన్ను తరిమికొడతావా? అంత దమ్ము, ధైర్యము నీకుందా? నీ కాంగ్రెస్ పార్టీకి ఉందా? మీ ప్రభుత్వానికి ఉందా?' అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. 'నేను సవాల్ చేస్తున్నా.. నన్ను ఈ తెలంగాణ గడ్డ పొలిమేర నుంచి తరమికొట్టే వ్యక్తి ఈ గడ్డ మీద ఇంకా పుట్టలేదు' అని కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం అంబర్‌పేట్ నియోజకవర్గ బీజేపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'రేవంత్ నన్ను తెలంగాణ నుంచి తరిమికొడతాడంట. నేను బీఆర్ఎస్ కార్యకర్తను కాను. కాంగ్రెస్ కార్యకర్తను కాను. చేతకాని రాహుల్‌గాంధీ నేతృత్వంలో పనిచేస్తున్న వ్యక్తినీ కాదు. నేను భారతీయ జనతాపార్టీ కార్యకర్తను. నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్రమంత్రిగా ఉన్నా. ఈ దేశం కోసం ప్రాణాలకు తెగించి పనిచేసే వాళ్లే బీజేపీ కార్యకర్తలు' అని వ్యాఖ్యానించారు. రేవంత్ పదేపదే బీజేపీ ఎంపీలు మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సోమవారం
15 జూన్, 2026
సంపుటి: 2 | సంచిక: 26
Follow:

## భారత్-ఫ్రాన్స్ వాణిజ్యం ఐదేళ్లలో డబుల్

(మొదటి పేజీ తరువాయి)

చేసిందని మోదీ అన్నారు. భారతదేశం పరిష్కార కేంద్రం(సొల్యూషన్ హబ్) అని పేర్కొన్నారు. నీస్ నగరంలో ఏర్పాటు చేసిన 'భారత్ ఇన్నోవేట్స్ 2026' కాన్క్లేవ్‌ను మేక్రాన్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. మానవాళికి ఎంత ఉపయోగపడ్డాయనే దానిపైనే ఆవిష్కరణల విలువ ఆధారపడి ఉంటుందన్నారు. ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సవాళ్లకు పరిష్కారం చూపేందుకు భారత్, ఫ్రాన్స్ ఎన్నో ఏళ్లుగా కలిసి పని చేస్తున్నాయని, భారత్ ఇన్నోవేటివ్స్ కూడా అందు లోని భాగమేనని చెప్పారు. మేక్రాన్ మాట్లాడు తూ.. భారత్‌ను ఆవిష్కరణల దేశమని కొని యాడారు. మేకిన్ ఇండియాలో భాగంగా వివిధ రంగాల్లో తాము భారత్‌తో కలిసి పని చేస్తున్నామని తెలిపారు. స్మాల్ మాడ్యూల్ అభివృద్ధి సహా అణు విద్యుత్ రంగంలో భారత్‌తో ఉన్న బంధాన్ని విస్తరించేందుకు ఉన్న అవకాశాలను మేక్రాన్ ప్రస్తావించారు. ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుల్ మేక్రాన్‌తో ఆదివారం భేటీ అయ్యారు.

## వర్షాల సమయంలో అలసత్వం వహిస్తే వేటు!

(మొదటి పేజీ తరువాయి)

లోపించిందన్నారు. ఈ పరిస్థితికి కారణాలను విశ్లేషించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్‌లను ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనల మేరకు వర్షాలపై అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షం సమయంలో మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, హైడ్రా, ట్రాఫిక్, జలమండలి సిబ్బందితో పాటు సివిల్ పోలీసులు కూడా క్షేత్రస్థాయిలో ఉండాల్సిందేనన్నారు. పోలీసు కమిషనర్ నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు రోడ్లపైకి రావాల్సిందేనని తేల్చిచెప్పారు. వర్షం కారణంగా ట్రాఫిక్ జామ్ అయితే ఇకపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ విభాగం లోని ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని డీజీపీకి సూచించారు. మానవ తప్పిదాల వల్ల సమస్యలు తలెత్తితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోనన్నారు. వర్షాల సమయంలో ఏర్పడే వాటర్ లాగింగ్ పాయింట్లు, బ్లాక్ స్పాట్లు, ట్రాఫిక్ జామ్ అయ్యే ప్రాంతాల డేటా ఆధారంగా అధికారులు సన్నద్ధం కావాలని సూచించారు. వర్షం కారణంగా పలు చోట్ల చెట్లు కూలిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడటంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ పునరుద్ధరణ వెంటనే జరగాలని, అవసరమైన చోట్ల మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలన్నారు. వర్షం సమయంలో విద్యుత్ శాఖ సిబ్బంది అంతా క్షేత్రస్థాయిలో పనిచేసేలా చూడాలన్నారు.

### అనుమతి లేకుండా ప్రాజెక్టు వదిలి వెళ్లొద్దు

వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల వద్ద పటిష్ట చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సీఎం సూచించారు. మాన్యువల్ ప్రకారం ప్రాజెక్టుల నిర్వహణ ఉండాలన్నారు. వర్షాకాలంలో ప్రాజెక్టుల వద్ద సంబంధిత ఇంజనీర్లు తప్పనిసరిగా స్థానికంగా ఉండాలని పేర్కొన్నారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ప్రాజెక్టులను వదిలి వెళ్లే ఇంజనీర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ కార్యదర్శిని ఆదేశించారు. ప్రాజెక్టుల గేట్ల మరమ్మతులు, నిర్వహణకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాకు సూచించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలన్నారు. ముఖ్యంగా విత్తనాలు, యూరియా పంపిణీపై దృష్టి సారించాలని, రైతు వేదికల ద్వారా యూరియా పంపిణీ చేయాలని సూచించారు. యూరియా స్టాక్, పంపిణీ కోసం స్థానిక వ్యవసాయ అధికారిని బాధ్యుడిగా నియమించడంతో పాటు రెవెన్యూ సిబ్బందిని కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. సన్న వడ్ల కోసం వ్యవసాయ శాఖ ప్రకటించిన ఎనిమిది రకాల విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలని ఆదే శించారు.

### తాగునీరు కలుషితం కావొద్దు..

వర్షాల కారణంగా తాగునీరు కలుషితం కాకుండా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. గతంలో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు నీటి పరీక్షలు నిర్వహించాలని జలమండలి అధికారులను ఆదేశించారు. నీరు కలుషితం కావడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్య శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని అన్నారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మందులను సిద్ధం చేసుకోవాలన్నారు. వర్షాల కారణంగా నీరు నిలిచి అపరిశుభ్ర వాతావరణం ఏర్పడే అవకాశం ఉన్నందున శానిటేషన్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ , జలమండలి, వైద్య ఆరోగ్య శాఖలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని సీఎస్ జయేశ్ రంజన్‌కు సూచించారు. పోలీసు, ట్రాఫిక్, ఫైర్, హైడ్రా, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సంస్థలతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించారు.

### విద్యాశాఖపై నేడు సీఎం మీడియా సమావేశం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం విద్యాశాఖకు సంబంధించిన అంశాలపై సచివాలయంలో మీడియా సమావేశం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల దాకా నిర్వహించే ఈ సమావేశంలో విద్యార్థుల యూనిఫారాల కొనుగోలు అంశాన్ని సీఎం వివరించే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

## విల్లు వీరుడికి తొలి స్వర్ణం

**అంటాల్య (టర్కీ):** ఎన్నాళ్లుగానో ఊరిస్తున్న ప్రపంచకప్ వ్యక్తిగత స్వర్ణాన్ని తెలుగు ఆర్చర్ ధీరజ్ బొమ్మదేవర ఎట్టకేలకు అందుకున్నాడు. ఆదివారం జరిగిన ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్-3 పోటీల్లో పురుషుల రికర్వ్ వ్యక్తిగత విభాగం ఫైనల్లో ధీరజ్ 7-3తో దక్షిణ కొరియా స్టార్, పారిస్ విశ్వక్రీడల కాంస్య పతక విజేత లీ వూ సియోక్‌కు షాకిచ్చాడు. విజయవాడకు చెందిన 24 ఏళ్ల ధీరజ్‌కు ప్రపంచకప్ వ్యక్తిగత విభాగంలో ఇదే తొలి పసిడి పతకం. గతంలో ఈ విభాగం నుంచి అత్యుత్తమంగా మూడు కాంస్యాలు (2023, 24, 25) గెలిచాడు. ఇక, వ్యక్తిగత విభాగం ఫైనల్ చేరే క్రమంలో ధీరజ్ సెమీఫైనల్లో 6-4తో జర్మనీ ఆర్చర్ మోర్టిజ్ వీజర్‌ను ఓడించాడు. అంతకుముందు జరిగిన రికర్వ్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో మహారాష్ట్ర అమ్మాయి కుంకుమ్ మొహద్ జతగా ధీరజ్ స్వర్ణం నెగ్గాడు. టైటిల్ పోరులో ధీరజ్/కుంకుమ్ ద్వయం 5-1తో కొరియా జంట కిమ్ జే డియోక్/ఓ యే జిన్‌ను కంగుతినిపించింది. 17 ఏళ్ల కుంకుమ్‌కు ఇది రెండో వరల్డ్‌కప్ స్వర్ణం. ఇటీవల షాంఘైలో రికర్వ్ టీమ్ ఈవెంట్‌లో విజేతగా నిలిచింది. ఇక, ఆర్మీ ఆటగాడైన ధీరజ్ ఇప్పుడు ఓవరాల్‌గా 12 ప్రపంచకప్ పతకాలను ఖాతాలో వేసుకున్నాడు.

# మౌనమైన గంటల సవ్వడి!



గడగోజు రవీంద్రాచారి
(సెల్: 9848772232)

- నాగలి మూలపడింది.. కొలిమి చల్లారింది..
- మసకబారుతున్న పల్లె జ్ఞాపకాలు

నాడు తెల్లవారుజామున కోడికూతతో పాటే కాడెడ్ల మెడలోని గంటల సవ్వడి పల్లెను మేల్కొలిపేది. రైతు నాగలి భుజాన వేసుకుని, పొగాకు చుట్ట నోటబెట్టి, ఎడ్లను ముందుకు నడుపుతుంటే.. అది కేవలం వ్యవసాయం కాదు, ప్రకృతితో సాగిన ఒక పవిత్ర సంకీర్తనం! కానీ నేడు కాలం మారింది. సాంకేతికత పేరిట వచ్చిన ఆధునిక యంత్రాల దాటికి తట్టుకోలేక, శతాబ్దాల నాటి గ్రామీణ సంస్కృతి చరిత్ర పుటల్లో కలిసిపోతోంది. పల్లె జీవన విచ్ఛిన్నతపై ప్రత్యేక విశ్లేషణాత్మక కథనం.

ఆకాశం నల్లటి ముసుగేసుకుంది. ముసిరిన మబ్బులు నేలను తాకుతుంటే, తొలి వాన చినుకుల సువాసనకు మట్టి పరవశించిపోతోంది. చెరువులు, కుంటలు జలకళ సంతరించుకుంటుండగా రైతు చూపు మళ్లీ పొలాలవైపు మళ్లింది. దున్నకాలు మొదలయ్యాయి, విత్తనాలు సిద్ధమవుతున్నాయి. కానీ, ఒకప్పటి పల్లెటూరి వానాకాలం తెచ్చే ఆ సంప్రదాయాల సందడి, ఆ ఆత్మీయతల పలకరింపులు ఇప్పుడు ఎక్కడ?

నాడు తెల్లవారుజామునే కోడికూతతో పాటే కాడెడ్ల మెడలోని గంటల సవ్వడి గ్రామాల్లో ఒక దివ్యమైన సంగీతంలా వినిపించేది. ఆ సవ్వడే పల్లెను నిద్రలేపే అలారమ్. మసక చీకట్లోనే రైతు నాగలి భుజాన వేసుకుని పొలం బాట పడితే.. ప్రకృతి సైతం మురిసిపోయే అద్భుతమైన దృశ్యం ఆవిష్కృతమయ్యేది. చుక్క పొడిచే సమయానికి పొలం చేరుకుని, మట్టిని నమ్ముకుని సాగిన ఆ జీవన విధానం ఒక అద్భుత కావ్యం.



కానీ, నేడు కాలం మారింది. సాంకేతికత పెరిగింది. ఒకప్పుడు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు, వ్యవసాయానికి వెన్నెముకగా నిలిచిన ఎద్దుల వ్యవసాయం.. నేడు ఆధునిక యంత్రాల దాటికి తట్టుకోలేక చరిత్ర పుటల్లో కలిసిపోతోంది. నాగలి స్థానంలో ట్రాక్టర్, ఎద్దుబండి స్థానంలో ట్రాలీ, కొలిమి స్థానంలో యంత్రాల షెడ్లు వచ్చాయి. పనులు వేగంగా జరుగుతున్నా, పల్లె జీవనానికి ఆత్మలా నిలిచిన ఎన్నో సంప్రదాయాలు కాలగర్భంలో కలిసిపోతున్నాయి.

### ఇనుప చక్రాల కింద నలిగిన ఆత్మీయ బంధం

ఒకప్పుడు రైతు ఇంటి ఆస్తి అంటే కేవలం భూమి కాదు, పెరట్లో కట్టేసిన పశుసంపద. పొలం దున్నడం నుంచి పండిన పంటను ఇంటికి చేర్చే వరకు ప్రతి పనిలో ఎద్దుల పాత్ర ఉండేది. ఉదయం, సాయంత్రం సమయానికి వాటికి మేత వేయడం, నీళ్లు పెట్టడం, మేపుకొచ్చేందుకు తీసుకెళ్లడం రైతు నిత్యకృత్యం. రైతు ఎంత పనిలో ఉన్నా ఎద్దుల ఆకలి తీర్చడానికి సమయానికి ఇంటికి చేరుకునేవాడు.

ఎద్దులను కేవలం పశువులుగా కాకుండా కుటుంబ సభ్యుల్లా చూసుకునేవారు. వాటికి బసవన్న, రాముడు, భీముడు అని పేర్లు పెట్టి పిలిచేవారు. సంక్రాంతి, పొలాల అమావాస్య వంటి పండుగల సందర్భంగా వాటిని అందంగా అలంకరించి పూజలు చేసేవారు. రైతు కష్టసుఖాల్లో ఎద్దులు సమాన భాగస్వాములుగా ఉండేవి. నేడు ట్రాక్టర్లు ఆ స్థానాన్ని ఆక్రమించడంతో ఆ అనుబంధం కూడా జ్ఞాపకాలకే పరిమితమవుతోంది. యంత్రానికి గ్రీజు పూస్తున్నాం కానీ, నాడు ఎద్దుల పట్ల చూపిన ప్రేమను చూపలేకపోతున్నాం.



### అటకెక్కిన సాంప్రదాయ సాగు

ఒకప్పుడు వ్యవసాయం అంటే నాగలి, గొర్రు, గుంటుక, ఎడ్లబండి, కాడి, పగ్గాలు తప్పనిసరి. భూమిని లోతుగా దున్ని ప్రాణం పోసేందుకు నాగలి వాడితే, పదునైన భూమిలో విత్తనాలు వరుసక్రమంలో వేయడానికి గొర్రును ఉపయోగించేవారు. మొలిచిన పంటలో కలుపు నివారణకు, భూమిని సమానం చేయడానికి గుంటుకను నడిపేవారు. ఇక పండిన పంటను, గడ్డిని చేను నుంచి ఇంటికి రవాణా చేయడానికి ఎడ్లబండే ఏకైక శరణ్యం. ప్రతి రైతు ఇంటి వద్ద లేదా బావి పక్కన ఈ పనిముట్లను భద్రపరిచేందుకు ప్రత్యేక గుడిసె (సావడి) ఉండేది. వ్యవసాయ పనులు ముగిసిన తర్వాత వాటిని కడిగి, శుభ్రం చేసి జాగ్రత్తగా అక్కడే ఉంచేవారు. నేడు ఆ గుడిసెలు కూలిపోయాయి, ఆ పరికరాలు అటకెక్కాయి.

### మూగబోయిన గ్రామీణ పార్లమెంట్

వానాకాలం సమీపిస్తే గ్రామంలోని కమ్మరి, వడ్రంగుల ఇళ్ల వద్ద జాతరను తలపించే సందడి నెలకొనేది. రైతులు తమ నాగళ్లు, గొర్రులు, గుంటుకలు, ఎడ్లబండి సామగ్రిని తీసుకుని మరమ్మతుల కోసం వచ్చేవారు. కమ్మరి కొలిమిలో ఇనుమును ఎర్రగా కాల్చి, సుత్తె దెబ్బలతో నాగలి మొనలకు పదును పెట్టేవాడు. వడ్రంగి నాగలికి గట్టి కర్రలు అమర్చడం, మేడి తోకలు, నోగలు తయారు చేయడం, ఎడ్లబండ్లకు చెక్కలు బిగించడం వంటి పనులు చేసేవాడు. ఆ కొలిమి కేవలం పని జరిగే స్థలం కాదు; అదొక 'గ్రామీణ పార్లమెంట్'. కొలిమి చుట్టూ రైతులు గుమిగూడి వర్షాలు, పంటలు, మార్కెట్ ధరలు, రాజకీయాలు, గ్రామ విషయాలపై గంటల తరబడి ముచ్చటించుకునేవారు. ఆ ప్రదేశం గ్రామీణ సమాజానికి ఒక సమాచార కేంద్రంలా ఉండేది. ఇప్పుడు ఆ కొలిమి మంటలు ఆరిపోయాయి. రైతులతో కిటకిటలాడిన ఆ వాకిళ్లు వెలవెలబోతున్నాయి.

### పాటలోని ఆవేదన.. నేటి సజీవ వాస్తవం

గ్రామీణ జీవితంలో చోటుచేసుకుంటున్న విచ్ఛిన్నతను ప్రతిబింబిస్తూ ప్రజాకవి అందెశ్రీ రాసిన "పల్లె కన్నీరు పెడుతుందో..." పాట నేడు అక్షరాలా సజీవ వాస్తవంగా కనిపిస్తోంది. "కమ్మరి కొలిమిలో దుమ్ము పేరింది.. వడ్రంగి వాకిట కలుపు మొలిచింది..." అని నాడు పాటలో పలికిన ఆవేదన నేడు ప్రతి పల్లెలో కళ్లముందు కనిపిస్తోంది. చేతివృత్తిదారులు ఉపాధి కోల్పోయి, పొట్ట చేతపట్టుకుని పట్టణాలకు వలస వెళ్తున్నారు. ఒకప్పుడు ఆసాములు కూర్చునే అరుగులు, కమ్మరి-వడ్రంగి పనిముట్లతో సందడిగా ఉండే వాకిళ్లు నేడు నిశ్శబ్దంగా మారాయి. వ్యవసాయ పనిముట్లను తయారు చేసిన విశ్వకర్మలు నేడు పట్టణాల్లో ఫర్నిచర్ షాపుల్లోనో, కట్టడాల కూలీలుగానో మారిపోవడం సామాజిక విషాదం.

### అనుబంధమే అసలైన సంపద

ఆ రోజుల్లో రైతుకు, కమ్మరి-వడ్రంగులకు మధ్య ఉన్న సంబంధం కేవలం కొనుగోలుదారు-అమ్మకందారు లాంటిది కాదు. అది పరస్పర సహకారంపై ఆధారపడిన "ఆయకట్టు (బాలావుతా)" జీవన విధానం. పంట కోత పూర్తయిన తర్వాత కల్లం (నూర్పిడి స్థలం) వద్దనే కమ్మరి, వడ్రంగులకు తగిన పారితోషికం లభించేది. కుండలతో లేదా తవ్వలతో కొలిచి వరి, జొన్నలు, మొక్కజొన్నలు అందించేవారు. కందులు, పెసర్లు, పల్లీలు, ఇతర పంటల్లో కూడా వాటా ఇచ్చేవారు. రైతు పండించిన పంటలో కులవృత్తిదారులకు సగర్వమైన హక్కు ఉండేది. అక్కడ డబ్బుతో పని లేదు; కేవలం నమ్మకం, అనుబంధం, పరస్పర గౌరవం మాత్రమే పెట్టుబడి.

### పెరిగిన వేగం.. తరిగిన బంధాలు

గత మూడు దశాబ్దాలుగా వ్యవసాయంలో యాంత్రీకరణ విప్లవాత్మకంగా పెరిగింది. ట్రాక్టర్లు, రోటావేటర్లు, కల్టివేటర్లు, హార్వెస్టర్లు గ్రామాలను ముంచెత్తాయి. దున్నకం నుంచి కోత వరకు, విత్తడం నుంచి నూర్పిడి వరకు దాదాపు అన్ని పనులు యంత్రాల ద్వారానే జరుగుతున్నాయి. దీనివల్ల పనులు వేగంగా పూర్తవుతున్నాయి, శ్రమ తగ్గుతోంది, తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయడం సాధ్యమవుతోంది. కానీ, దీని వెనుక ఉన్న చీకటి కోణం ఏమిటంటే..

### పెట్టుబడి భారం..

ఒకప్పుడు ఎద్దులతో దున్నకం చేస్తే సొంత మేత, సంరక్షణ ఖర్చులతోనే పని జరిగిపోయేది. ఇప్పుడు ప్రతి చిన్న పనికి ట్రాక్టర్ అద్దె, డీజిల్ ధరలు, యంత్రాల నిర్వహణ ఖర్చులు భరించాలి. గతంలో రైతు స్వయంసమృద్ధితో ఉండేవాడు;



ఇప్పుడు ప్రతి దశలో కార్పొరేట్ కంపెనీల యంత్రాలపై, అద్దెలపై ఆధారపడాల్సి వస్తోంది.

### కూలీలకు కరువైన ఉపాధి

ఒకప్పుడు వ్యవసాయ సీజన్ వచ్చిందంటే గ్రామాల్లో కూలీలకు చేతినిండా పని ఉండేది. దున్నకం, నాట్లు, కలుపు తీయడం, కోతలు, రవాణా వంటి పనుల్లో వందలాది మంది ఉపాధి పొంది ఇల్లు గడుపుకునేవారు. నేడు యంత్రాల వినియోగం విపరీతంగా పెరగడంతో మానవ శ్రమ అవసరం క్రమంగా తగ్గిపోతోంది. హార్వెస్టర్ వస్తే వంద మంది కూలీల పని గంటల్లో ముగుస్తుంది, కానీ ఆ వంద మంది కూలీల పొట్ట కొడుతుంది. దీంతో గ్రామీణ పేదలు ఉపాధి కరువై నగరాల వైపు వలస బాట పడుతున్నారు. పల్లెలు వృద్ధులకు మాత్రమే నిలయాలుగా మారుతున్నాయి.

### పేర్లు మాత్రమే మిగిలే ప్రమాదం!

ఈ తరం పిల్లలను అడిగితే ఐప్యాడ్లు, స్మార్ట్‌ఫోన్ల గురించి చెప్తారు కానీ.. నాగలి, గొర్రు, గుంటుక, నోగలు, మేడి తోక, కాడి, పగ్గాలు అంటే ముఖం చాటేస్తారు. ఒకప్పుడు రైతు జీవితానికి వెన్నెముకగా నిలిచిన ఈ పరికరాలు ఇప్పుడు కేవలం మ్యూజియంలలోనో, లేదా పెద్దల జ్ఞాపకాల పుటల్లోనో మాత్రమే శేషాలుగా మిగిలి పోతున్నాయి. మన సంస్కృతికి సంబంధించిన పదజాలం అంతరించిపోయే ప్రమాదంలో పడింది.

### ఆత్మను కోల్పోతున్న పల్లె

అభివృద్ధి కోసం యాంత్రీకరణ అవసరమే. వ్యవసాయాన్ని సులభతరం చేయడంలో, ఆహార భద్రత సాధించడంలో యంత్రాల పాత్రను ఎవరూ కాదనలేరు. కానీ, ఆర్థిక లాభాల వేటలో పల్లె జీవనానికి ప్రాణం పోసిన ఆత్మీయ అనుబంధాలు, మానవ సంబంధాలు, కులవృత్తుల సంప్రదాయాలు మృగ్యమౌతున్నాయి. ఒకప్పుడు వానాకాలం వస్తే కొలిమి మంటలు రాజేవి... ఎద్దుల మెడలోని గంటలు మంగళ ధ్వనుల్లా మోగేవి... రైతుల హృదయపూర్వక నవ్వులతో గ్రామం కళకళలాడేది. నేడు అదే వానాకాలం కేవలం ట్రాక్టర్ల గర్జనలతో, యాంత్రికమైన శబ్దాలతో మొదలవుతోంది. నాగలి నుంచి ట్రాక్టర్ వరకు సాగిన ఈ ప్రయాణం వ్యవసాయాన్ని ఆధునీకరించింది కావచ్చు.. కానీ పల్లె ఆత్మను మాత్రం మసకబార్చింది. కమ్మరి కొలిమిలో దుమ్ము పేరినప్పుడు, వడ్రంగి వాకిలి వెలవెలబోయినప్పుడు, ఎద్దుల గంటలు మౌనమైనప్పుడు... అక్కడ అంతరిస్తున్నది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదు; ఒక గొప్ప సంస్కృతి, ఒక పవిత్రమైన జీవన విధానం, ఒక మానవీయ యుగం కాలగర్భంలో కలిసిపోతోందనే చేదు నిజం గ్రామీణ భారతాన్ని తీవ్రంగా కలచివేస్తోంది.



## విద్వేషరహిత భారతమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

యువతను జాగృతం చేసేందుకు ప్రారంభమైన ఉద్యమమని సోనమ్‌వాంగ్ చుక్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మంత్రి అయినా, ప్రధానమంత్రి అయినా తప్పు జరిగితే సమాధానం చెప్పాల్సిందేనని అన్నారు. పరీక్ష నిర్వహణ లోపాలకే పరిమితం కాకుండా, విద్యావ్యవస్థకు బలమైన పునాది ఏర్పాటు చేసే దిశగా సీజేపీ ఉద్యమం సాగాలని ఆకాంక్షించారు. పాడైన విద్యావ్యవస్థకు మరమ్మతు చేయాలా? లేదా పూర్తిగా మెరుగైన వ్యవస్థను నిర్మించాలా? అనే అంశంపై లోతైన చర్చ జరగాలన్నారు. సీజేపీ చేపట్టిన ఈ నిరసన మరింత పెద్ద ఉద్యమంగా మారకముందే ప్రభుత్వాలు విద్యావ్యవస్థలోని అన్ని విభాగాల్లో జవాబుదారీతనం తీసుకురావాలని హితవు పలికారు. అదే విధంగా పర్యావరణాన్ని కూడా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా అడవులను ధ్వంసం చేసి భవనాలు నిర్మించి అదే అభివృద్ధి అని భావించేలా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛమైన గాలి, నీరు భావితరాలకు అందించడమే అసలైన అభివృద్ధి అని వాంగ్‌చుక్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగబద్ధమైన హక్కుల సాధన కోసం చేసే శాంతియుత నిరసనలో పాల్గొనడానికి భయపడాల్సిన పరిస్థితులు ఉండడంపై వాంగ్‌చుక్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రశ్నించిన వ్యక్తులను వేధింపులకు గురి చేయడం ప్రజాస్వామ్య లక్షణం కాదన్నారు. ఇప్పుడున్న పరిస్థితులే కొనసాగితే చైనా, ఉత్తరకొరియాకు భారత్‌కు తేడా ఏంటని ప్రశ్నించారు. నిర్భయత్వం, ప్రేమతత్వం కలగలసిన దేశాన్ని నిర్మిద్దామంటూ సోనమ్‌వాంగ్‌చుక్ యువతకు పిలుపునిచ్చారు. ఇక, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న సీజేపీ ఉద్యమకారులను దేశద్రోహులనడం తగదని ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి విజేత దహియ అన్నారు. సీజేపీపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని దేశం గమనిస్తోందని హెచ్చరించారు. ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాగా, తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ మాజీ అధ్యక్షుడు ఆకునూరి మురళి, ప్రొఫెసర్ నాగేశ్వర్‌తోపాటు వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ప్రతినిధులు ఈ నిరసనలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

## డిస్మిస్ అంటే ఉద్యోగిని రోడ్డున పడేయడమే

(మొదటి పేజీ తరువాయి)

అదనపు శిక్షగా మార్చడం ఎంతమాత్రం సరికాదని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. 11 ఏళ్ల సుదీర్ఘ న్యాయపోరాటం తర్వాత మహారాష్ట్ర విద్యుత్తు పంపిణీ సంస్థకు చెందిన ఒక మహిళా ఉద్యోగికి ఊరటనిస్తూ కోర్టు ఈ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. మహారాష్ట్ర విద్యుత్తు పంపిణీ 1985లో సురేఖ ఉద్యోగంలో చేరారు. బదిలీల వ్యవహారంలో ఆ సంస్థపై ఆమె న్యాయపోరాటం చేసి గెలిచారు. దీనికి కక్ష సాధింపుగా సంస్థ ఆమెపై అంతర్గత విచారణ జరిపి, 2006లో సస్పెండ్ చేసింది. 2017లో ఆమెను ఉద్యోగం నుంచి తొలగించింది. పైగా, 11 ఏళ్ల సస్పెన్షన్ కాలాన్ని కూడా శిక్షగా మారుస్తూ ఆమెకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలను నిలిపివేసింది. దీనిపై సురేఖ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ పిటిషన్‌పై సుదీర్ఘ విచారణ అనంతరం ధర్మాసనం కీలక తీర్పునిచ్చింది. అవినీతికి, అధికారుల మాట వినకపోవడానికి మధ్య ఎంతో వ్యత్యాసం ఉందని న్యాయస్థానం గుర్తు చేసింది. బాధితురాలిపై వచ్చిన ఆరోపణలు కేవలం క్రమశిక్షణా రాహిత్యానికి సంబంధించినవేనని.. అవినీతి, లంచగొండితనం, నిధుల దుర్వినియోగం లాంటి తీవ్రమైన నేరాలు కావని కోర్టు అభిప్రాయపడింది. అందువల్ల ఉద్యోగం నుంచి తీసేయడం ఘోరమైన శిక్ష అవుతుందని పేర్కొంది. అలాగే, దాదాపు 11 ఏళ్ల పాటు ఉన్న సస్పెన్షన్ కాలాన్ని అదనపు శిక్షగా పరిగణించడాన్ని తప్పుబట్టింది. సర్వీస్ రూల్స్ అనుమతిస్తే తప్ప, ఒకే తప్పునకు రెండు వేర్వేరు శిక్షలను కలిపి ఇవ్వడానికి వీల్లేదంది. ఈ సస్పెన్షన్ కాలాన్ని మొదటి 6నెలలు, ఆ తర్వాత మిగిలిన 10.4 ఏళ్లుగా విభజించి.. ఆమెకు అందాల్సిన ఆర్థిక ప్రయోజనాలను చెల్లించాలని ధర్మాసనం ఆదేశించింది.

## అంత దమ్ము, ధైర్యం నీకుందా?

(మొదటి పేజీ తరువాయి)

రాజీనామా చేయాలని అంటున్నాడని.. ఎందుకు రాజీనామా చేయాలని ప్రశ్నించారు. 'మెట్రో మొదటి దశకు కేంద్రం రూ.1200 కోట్లు ఇచ్చినందుకా? రెండో దశకు మోదీ ప్రభుత్వం అంగీకరించినందుకా? 50 శాతం నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నందుకా?.. దేనికి రాజీనామా చేయాలి?' అని నిలదీశారు. 'ఎన్నికల్లో హామీలిచ్చారు. గ్యారెంటీలు అన్నారు. సోనియా, రాహుల్, ప్రియాంక ఊరూరా తిరుగుతూ హామీలిచ్చి గద్దెనెక్కారు. ఆ హామీలకు ఎవరు బాధ్యత వహిస్తారు? వాటిని అమలు చేయకుండా రెండున్నరేళ్లుగా ప్రజలకు వెన్నుపోటు పొడుస్తున్నారు. దానికి ఎవరు బాధ్యత వహించి, రాజీనామా చేస్తారో చెప్పండి?' అని సీఎంను ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలనూ మోసగించిందన్నారు. కేంద్రం ధాన్యం కొనుగోళ్లకు భారీగా నిధులు అందిస్తోందని, 55 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. ఎన్నికల సమయంలో క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ నేతలు.. తర్వాత మాట మార్చారని మండిపడ్డారు. అంబర్‌పేట్ మహంకాళి ఆలయం ఎదుట ఫ్లైఓవర్ కింద రోడ్డు నిర్మాణం చేపడుతుంటే, కొంతమంది మజ్లిస్ నేతలు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంతో కుమ్మక్కై అడ్డంకులు సృష్టించారన్నారు.

## చుక్క రక్తం.. ఒక జీవితానికి వెలుగు

**హైదరాబాద్, జూన్14 (వార్త వేదిక సూర్య):**

రక్తదానం వైద్య సాయం మాత్రమే కాదని, మానవత్వానికి, సామాజిక బాధ్యతకు ప్రతీక అని గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. మనం దానం చేసే రక్తంలోని ప్రతిచుక్క ఒక రోగికి జీవితంపై కొత్త ఆశను, జీవించే అవకాశాన్ని అందిస్తుందన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఎన్టీఆర్ మార్గ్‌లోని అంబేద్కర్ విగ్రహం నుంచి రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీని గవర్నర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం లోక్‌భవన్‌లో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ అపరిచితుల ప్రాణాలను కాపాడేందుకు ముందుకొచ్చే స్వచ్ఛంద రక్తదాతలు నిజమైన హీరోలని కీర్తించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద రక్తదానాన్ని ప్రోత్సహిస్తూ విశిష్ట సేవలందించిన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రెడ్‌క్రాస్ శాఖ చైర్మన్, మంత్రి జూపల్లి కృష్ణారావు ఓఎస్డీ రాజేశ్వర్‌రావుకు గవర్నర్ హయ్యెస్ట్ బ్లడ్ డోనర్ మోటివేటర్ 2026 అవార్డును అందజేశారు.రక్తదాన ఉద్యమాన్ని యువత పల్లెల వరకు తీసుకెళ్లాలని గవర్నర్ పిలుపునిచ్చారు.

# అక్షరానికి అమావాస్య అడ్డా..?



### తొలిరోజు పంపాలా.. వద్దా..?
### తల్లిదండ్రుల తర్జనభర్జనలు.. సోమవారం తప్పితే బుధవారమేనా ..?

**-గడగోజు రవీంద్రాచారి.9848772232**




వేసవి సెలవులు ముగియడంతో రాష్ట్రవ్యాప్తంగా జూన్ 15న పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. అయితే అదే రోజు అమావాస్య కావడంతో కొందరు తల్లిదండ్రుల్లో సందిగ్ధత నెలకొంది. కొత్త విద్యాసంవత్సరం తొలి రోజునే పిల్లలను బడికి పంపాలా, వద్దా అనే చర్చ ఇప్పుడు జోరుగా సాగుతోంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ సెంటిమెంట్ కేవలం గ్రామాలకే పరిమితం కాలేదు. పట్టణాల్లో, చదువుకున్న కుటుంబాల్లోనూ ఇదే చర్చ వినిపిస్తోంది.

అభివృద్ధి, సాంకేతికత, ఆధునిక జీవన విధానం ఎంత పెరిగినా.. కొన్ని పాత నమ్మకాలు మాత్రం ఇంకా సమాజాన్ని వెంటాడుతూనే ఉన్నాయి. ఒకప్పుడు శుభకార్యాలకే పరిమితమైన తిథులు, ముహూర్తాల ప్రాధాన్యం ఇప్పుడు పిల్లల చదువుల వరకూ చేరడం చర్చనీయాంశంగా మారింది. అమావాస్య రోజు బడికి పంపితే మంచిది కాదనే అభిప్రాయాన్ని కొందరు వ్యక్తం చేస్తుండగా, చదువులకు అమావాస్యతో ఎలాంటి సంబంధం లేదని మరికొందరు వాదిస్తున్నారు.

ఇదే సెంటిమెంట్ కారణంగా కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు ముందుగానే జూన్ 12న ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించి రిబ్బన్లు కట్ చేయడం కూడా చర్చకు దారితీసింది. పిల్లలకు శాస్త్రీయ ఆలోచనలు నేర్పాల్సిన విద్యాసంస్థలే ఇలాంటి విషయాలకు ప్రాధాన్యం ఇవ్వడం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

వాస్తవానికి అమావాస్య అనేది సహజంగా జరిగే ఖగోళ ప్రక్రియ మాత్రమే. దానికి పిల్లల చదువులు, ప్రతిభ, భవిష్యత్తుతో ఎలాంటి సంబంధం లేదని విద్యావేత్తలు చెబుతున్నారు. విద్యార్థుల విజయానికి కారణం వారి కృషి, క్రమశిక్షణ, చదువుపై ఆసక్తి మాత్రమేనని పేర్కొంటున్నారు.

మరోవైపు, కొందరు తల్లిదండ్రులు సోమవారం బదులుగా బుధవారం నుంచి పిల్లలను పాఠశాలకు పంపాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో పాఠశాలల తొలి రోజు హాజరు ఎలా ఉంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

ఏది ఏమైనా, పిల్లల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాల్సిన ఈ కాలంలో పాత నమ్మకాల కంటే విద్యకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని మేధావులు సూచిస్తున్నారు. విద్యకు అడ్డంకి అమావాస్య కాదు.. అవగాహన లోపమేనని అభిప్రాయపడుతున్నారు. పిల్లలను తొలి రోజే ఉత్సాహంగా బడికి పంపడమే నిజమైన విద్యా సంస్కృతి అని పేర్కొంటున్నారు.






## ప్రపంచ విప్లవయోధుడు చేగువేరా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన జనసేన పార్టీ

చౌటుప్పల్ వార్త వేదిక సూర్య



ప్రపంచ విప్లవయోధుడు ఎర్నెస్టో చేగువేరా జయంతి సందర్భంగా జనసేన పార్టీ నాయకులు ఆముదాల పరమేశ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

"ప్రతి అడుగు స్వచ్ఛత వైపు.. ప్రతి గడప పరిశుభ్రత వైపు.. నవ నిర్మాణమే జనసేన లక్ష్యం – చౌటుప్పల్‌ను స్వచ్ఛంగా మారుద్దాం!" అని పిలుపునిస్తూ

పైలాన్ పార్క్ మరియు తంగేడు వనంలో చెత్తబుట్టలను పంపిణీ చేశారు. అలాగే చేగువేరా జీవితం, ఆయన విప్లవ భావజాలం, సామాజిక సేవా స్ఫూర్తిని తెలియజేసే పుస్తకాలను యువతకు, ప్రజలకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఆముదాల పరమేశ్ మాట్లాడుతూ, "దేశం, జాతి, మతం అనే సరిహద్దులను దాటి మానవత్వం కోసం పోరాడిన మహనీయుడు చేగువేరా. ప్రపంచ యువతలో సామాజిక చైతన్యం, పోరాట స్ఫూర్తి, సేవాభావాన్ని నింపిన గొప్ప విప్లవ యోధుడు. 'ప్రజల కోసం జీవించడం, అవసరమైతే ప్రజల కోసమే ప్రాణత్యాగం చేయడం' అనే సందేశాన్ని తన జీవితంతో చూపించిన మహోన్నత వ్యక్తి. సమాజం కోసం, దేశం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే ప్రతి జనసైనికుడు చేగువేరాను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలి"

చేగువేరా సిద్ధాంతాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, సమాజంలో మార్పు తీసుకురావాలనే తపన ప్రతి యువకుడిలో ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన చెత్తబుట్టల పంపిణీ కార్యక్రమం ద్వారా స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆముదాల పరమేశ్, బొల్లం మల్లేశ్, చిన్నం ప్రశాంత్,బద్రి రాజు, చిన్నం రాజీవ్ , పెద్దగొని లింగస్వామి,సరికొండ సంజయ్,పాశం శ్రీనాథ్,శ్రీకాంత్, ముద్దం రాజు,గణేష్, దొడ్డి వంశీ, బాలగోని శివ జన సైనికులు పాల్గొన్నారు

## ఓట్లు గల్లంతు కాకుండా అప్రమత్తంగా ఉండాలి

సికింద్రాబాద్, జూన్ 14(వార్త వేదిక సూర్య)



అర్హులు ఓట్లు గల్లంతు కాకుండా అప్రమత్తంగా ఉండాలని మాజీ వార్డు మెంబర్ సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ అన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు ఆదేశాల మేరకు బౌద్ధనగర్ డివిజన్ పలు ప్రాంతాల్లో ఇంటి ఇంటికి తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ... ఓటర్ జాబితాలో ఎలాంటి పొరపాట్లు ఉన్నా వెంటనే సరిచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ భాగ్యనగర్ డివిజన్ మహిళ అధ్యక్షురాలు అల్లం భాగ్యలక్ష్మి గౌడ్, మంద మురళి, కళ్ళు కలిం, జానకిరామ్, కన్నా, ఆర్.బాబు, దిద్ది జగన్, చింత కింది మల్లేష్, వల్లపు మురళి, గబ్బెట వెంకటేష్, గబ్బెట రాజు తదితరులున్నారు

# పావని కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో 18 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు








జగిత్యాల వార్తా వేదిక సూర్య

జగిత్యాల లోని పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యం లో ఆదివారం జగిత్యాల నియోజకవర్గ మరియు పరిసర ప్రాంతాలకు చెందిన 18మంది నిరుపేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి,ఉచిత మందులు, కంటి అద్దాలు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం, మాజీ ఏఎంసి ఛైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచులు శేఖర్ గౌడ్,రవీందర్ రావు,కౌన్సిలర్ లు కూతురు శేఖర్,కూతురు రాజేష్,సర్పంచ్ జమున రాజేందర్,శ్రీరామ్ బిక్షపతి,మాజీ ఎంపిటిసి భూపెల్లి శ్రీనివాస్, కాశీ రావు,మచ్చ శేఖర్,నలంద కాలేజీ కరస్పాండెంట్ నరేష్,ప్రిన్సిపాల్ ఈశ్వర్,బెజ్జంకి లక్ష్మణ్,శ్రీదర్, యవుసం గంగాధర్,రాజు ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛమైన ఓటరు జాబితాల కోసం ఎస్ ఐ ఆర్ -2026 కార్యక్రమానికి సహకరించండి

**- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు కొత్త సొల్కర్ రెడ్డి**

**- ఎస్ ఐ ఆర్ -2026 విజయవంతానికి ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి**

రాజేంద్రనగర్, జూన్ 14 ( వార్త వేదిక సూర్య ) :

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల పారదర్శకత, విశ్వసనీయతకు ఓటరు జాబితాల ఖచ్చితత్వం అత్యంత కీలకమని, ఈ లక్ష్యంతో భారత ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ )-2026 కార్యక్రమానికి ప్రతి పౌరుడు సహకరించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు కొత్త సోల్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఎన్నికలు ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబమని, అలాంటి ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా జరగాలంటే ఓటరు జాబితాలు పరిశుభ్రంగా, తప్పులులేకుండా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం చేపడుతున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమం ఓటరు జాబితాల సమగ్ర ప్రక్షాళనకు దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువతను ఓటర్లుగా నమోదు చేయడం, ఓటర్ల వివరాల్లో సవరణలు చేయడం, చిరునామా మార్పులను నమోదు చేయడం, మరణించిన వ్యక్తుల పేర్ల తొలగింపు, ద్వంద్వ నమోదుల నివారణ వంటి చర్యలు చేపడతారని వివరించారు. దీని వల్ల ఎన్నికల ప్రక్రియ మరింత పారదర్శకంగా మారి ప్రజల విశ్వాసం పెరుగుతుందని అన్నారు.


ఎస్ ఐ ఆర్ కార్యక్రమం విజయవంతం కావడంలో బూత్ లెవల్ ఆఫీసర్లు (బి ఎల్ ఒ లు) కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఇంటింటి సర్వేలు నిర్వహిస్తూ ఓటర్ల వివరాలను ధృవీక రించడం, కొత్త ఓటర్లను గుర్తించడం, అనర్హ నమోదులను తొలగించడం వంటి బాధ్యతలను వారు నిర్వహిస్తున్నారని చెప్పారు.తెలంగాణలో జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వేలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూలై 31న డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల కాగా, అభ్యంతరాలు, క్లెయిమ్‌ల పరిశీలన అనంతరం అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు వెల్లడించారు.

ప్రతి అర్హుడైన పౌరుడు తన పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని, కొత్తగా ఓటు హక్కు పొందిన యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీలు, బీఎల్ఏలు, ప్రజా ప్రతినిధులు, సామాజిక సంస్థలు ప్రజల్లో అవగాహన కల్పించి ఈ కార్యక్రమం విజయ వంతం చేయాలని కోరారు.స్వచ్ఛమైన ఓటరు జాబితా ఎన్నికల విశ్వసనీయతకు పునాది. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడం ద్వారా ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుంది అని కొత్త సోల్కర్ రెడ్డి పేర్కొన్నారు.

## కవిత అక్క నాయకత్వంపై విశ్వాసం..

### రాజేంద్రనగర్‌లో టీఆర్ఎస్‌లోకి 50 మంది యువత భారీ చేరిక

రాజేంద్రనగర్, జూన్ 14 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కాటేదాన్ డివిజన్‌లో టీఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సేన) పార్టీకి యువత నుంచి విశేష స్పందన లభించింది. కవిత అక్క నాయకత్వం, తెలంగాణ ప్రజల పట్ల ఆమె చూపుతున్న అంకితభావం, సామాజిక న్యాయం కోసం చేస్తున్న పోరాటానికి ఆకర్షితులై సుమారు 50 మంది యువకులు, సామాజిక కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కవిత అక్క స్వయంగా పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవ పరిరక్షణ, నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం సాధన, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కవిత అక్క నాయకత్వం తమకు స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు. కవిత అక్క మాట్లాడుతూ తెలంగాణ భవిష్యత్తును నిర్మించడంలో యువత పాత్ర అత్యంత కీలకమని అన్నారు. రాజకీయాలను ప్రజాసేవకు వేదికగా మార్చి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే శక్తిగా టీఆర్ఎస్‌ను తీర్చిదిద్దుతామని తెలిపారు. యువత, మహిళలు, రైతులు, కార్మికుల హక్కుల కోసం పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరడం టీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి నిదర్శనమని పార్టీ నాయకులు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరింత మంది యువకులు పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలిపారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సోమవారం
జూన్ 15, 2026
సంపుటి : 2 సంచిక : 26
Follow:

# నార్సింగి పార్కుల దుస్థితిపై బీఆర్ఎస్ ఆందోళన

## - తక్షణ చర్యలకు డిమాండ్



**రాజేంద్రనగర్, జూన్ 14 ( వార్త వేదిక సూర్య ) :**
నార్సింగి సర్కిల్-45 పరిధిలోని పార్కుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం చోటుచేసుకుందని బీఆర్ఎస్ పార్టీ మణికొండ, నేక్నాంపూర్ డివిజన్ల నాయకులు ఆరోపించారు. ఆల్కాపూర్ టౌన్‌షిప్‌లోని అబ్దుల్ కలాం పార్క్, కాళోజీ పార్కులను పరిశీలించిన నాయకులు పరిశుభ్రత లేకపోవడం, వాకింగ్ ట్రాక్‌లు దెబ్బతినడం, నీటి పారుదల వ్యవస్థ సరిగా లేకపోవడం వంటి సమస్యలను గుర్తించారు.

అబ్దుల్ కలాం పార్కులో చెత్త, నిర్మాణ వ్యర్థాలు పేరుకుపోవడంతో పాటు బోర్‌వెల్లు పనిచేయక పోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు.

కాళోజీ పార్కులో వర్షపు నీరు నిల్వ ఉండటం, అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిచిపోవడం వల్ల సందర్శకులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అర్బన్ బయోడైవర్సిటీ విభాగం ఆధ్వర్యంలో సుమారు 500 జీవించి ఉన్న మొక్కలను తొలగించడం పర్యావరణ పరిరక్షణకు విరుద్ధమని నాయకులు విమర్శించారు. పార్కుల్లో వెంటనే పరిశుభ్రత, నిర్వహణ చర్యలు చేపట్టి, మొక్కల పెంపకం, మౌలిక సదుపాయాల పునరుద్ధరణతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు - పాక సాయి కుమార్

**సికింద్రాబాద్, జూన్ 14(వార్త వేదిక సూర్య)**
ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినయోగించుకోవాలని బౌద్ధనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాక సాయి కుమార్ అన్నారు. ఆదివారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు బౌద్ధనగర్ డివిజన్ అంబర్ నగర్ లో పర్యటించి ఎస్ఐఆర్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ...ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఆయనతో పాటు స్థానిక నేతలు ఉన్నారు.




# కిస్మత్‌పూర్‌లో ఘనంగా "మన్నె శ్రీ భజన కీర్తనలు--II" పుస్తకావిష్కరణ

## - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ

**రాజేంద్రనగర్, జూన్ 14 ( వార్త వేదిక సూర్య ) :**
కిస్మత్‌పూర్‌లో ఆదివారం భక్తి, సాహిత్య వాతావర ణంలో "మన్నె శ్రీ భజన కీర్తనలు--××" పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. నంది పురస్కార గ్రహీత, ప్రముఖ రచయిత మన్నె మహాత్మరావు (మన్నెశ్రీ) రచించిన ఈ గ్రంథాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి సాహిత్యం సమాజంలో ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. మన్నెశ్రీ రచనలు తెలుగు భక్తి సాహిత్యంలో ప్రత్యేక స్థానం సంపాదించాయని, ఈ గ్రంథాన్ని డిజిటల్ వేదికల ద్వారా ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురావడానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. పుస్తక ప్రచురణకర్త నీరుడు శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ భజన సంప్రదాయాన్ని భావితరాలకు చేరవేయాలనే లక్ష్యంతో ఈ గ్రంథాన్ని ప్రచురించినట్లు తెలిపారు. తన తండ్రి స్వర్గీయ నీరుడు విఠలయ్య స్మారకార్థంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో సాహితీవేత్తలు, భజన బృందాల సభ్యులు, సామాజిక ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రచయిత మన్నెశ్రీని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

# భవన నిర్మాణ కార్మికులకు లేబర్ గుర్తింపు కార్డుల పంపిణీ



## : ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు

**రాజేంద్రనగర్, జూన్ 14 ( వార్త వేదిక సూర్య ) :**
భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం లేబర్ గుర్తింపు కార్డులను కార్మికులకు అందజేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యుడు నర్రాగిరి కృషితో మంజూరైన గుర్తింపు కార్డులను శంషాబాద్ లేబర్ అడ్డా వద్ద ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, సంఘం రాష్ట్ర నాయకుడు నర్రాగిరి చేతుల మీదుగా కార్మికులకు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి గిలకరాజు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పానుగంటి పర్వతాలు, నర్రాగిరి మాట్లాడుతూ లేబర్ అడ్డాల వద్ద మౌలిక సదు పాయాలు కల్పించే వరకు ఏఐటీయూసీ, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో



ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు. అలాగే కార్మికులకు రూ.5కే మధ్యాహ్న భోజనం పథకాన్ని లేబర్ అడ్డాల వద్ద అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గుర్తింపు కార్డులు పొందని కార్మికులు వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. గుర్తింపు కార్డుల మంజూరు కోసం కృషి చేసిన నర్రాగిరి, గిలకరాజును ఈ సందర్భంగా అభినందించారు.

# వాంబే కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రం

## - వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలి..
## - టీడీపీ సీనియర్ నాయకుడు ఉస్కామూరి విజయ్ కుమార్

**రాజేంద్రనగర్, జూన్ 14 ( వార్త వేదిక సూర్య ) :**



రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని వాంబే కాలనీలో డ్రైనేజీ సమస్య రోజురోజుకు తీవ్రమవుతూ స్థానిక ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని టీడీపీ సీనియర్ నాయకుడు ఉస్కామూరి విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వాటర్ ట్యాంక్ సమీపంలోని 19 బ్లాక్, ఈ బ్లాక్, 11 బ్లాక్ ప్రాంతాల్లో డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతూ రోడ్లపైకి రావడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. 19 బ్లాక్ మరియు 11 బ్లాక్ సమీపంలో ఉన్న నాలా పక్కన పెద్ద మొత్తంలో డ్రైనేజీ నీరు నిల్వ ఉండటంతో వర్షాలు కురిసిన ప్రతిసారి మురుగు నీరు కాలనీలోకి ప్రవేశిస్తోందని ఆయన పేర్కొన్నారు. దీంతో దుర్వాసన వ్యాపించడమే కాకుండా దోమలు పెరిగి ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతోందన్నారు. చిన్నారులు, వృద్ధులు, మహిళలు ఈ సమస్య కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యను స్థానిక ప్రజలు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని విజయ్ కుమార్ ఆరోపించారు. గతంలో కమిషనర్ దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకెళ్లగా డ్రైనేజీ సమస్య పరిష్కారానికి టెండర్ మంజూరైనట్లు సమాచారం వచ్చినప్పటికీ, పనులు మాత్రం ఇప్పటికీ ప్రారంభం కాలేదని అన్నారు. "రేపు, మాపు" అంటూ సంవత్సరాలుగా కాలయాపన చేస్తున్నారని, దాదాపు ఐదు నుంచి పది సంవత్స రాలుగా ప్రజలు ఇదే సమస్యతో సతమతమవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. భారీ వర్షాలు కురిస్తే డ్రైనేజీ నీరు ఇళ్లలోకి చేరి ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలకు కారణమయ్యే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల సంబంధిత అధికారులు, కమిషనర్, స్థానిక ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి ప్రాంతాన్ని పరిశీలించి పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు శాశ్వత ఉపశమనం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. వాంబే కాలనీ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ సమస్యను ఇకపై నిర్లక్ష్యం చేయకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఉస్కామూరి విజయ్ కుమార్ కోరారు. ప్రజల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ 'బస్తీ బాట'



## - సాయిబాబా నగర్‌లో రోడ్లపైనే ప్రవహిస్తున్న మురుగునీరు
## - అంధకారంలో కాలనీలు.. ఇళ్లల్లోకి విషసర్పాలు
## - ప్రజాపాలన కాదు.. మురికి పాలన నడుస్తోంది: ఎస్.వెంకటేష్, గుమ్మడి కుమార్ ధ్వజం



**రాజేంద్రనగర్, జూన్ 14 ( వార్త వేదిక సూర్య ) :**
రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని కాలనీలు, బస్తీలు సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నాయని, స్థానిక శాసనసభ్యుడు, అధికార యంత్రాంగం ప్రజా సమస్యలను పూర్తిగా గాలికొదిలేశారని బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాటేదాన్ డివిజన్ పరిధిలోని సాయిబాబా నగర్ సహా పలు కాలనీల్లో కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం 'బస్తీ బాట' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీల్లో పర్యటించిన బీఆర్ఎస్ శ్రేణులకు స్థానిక ప్రజలు తాము ఎదుర్కొంటున్న డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ.. సాయిబాబా నగర్ బస్తీల్లో జలమండలి, జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్లు కనిపిస్తోందన్నారు. ఏళ్ల నాటి పాత సివరేజ్ లైన్లు పూర్తిగా నిండిపోయి, మురుగునీరు రోడ్డు మధ్యలో ఏరులై పారుతోందని మండిపడ్డారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నది ప్రజా పాలన కాదని, మురికి పాలన నడుస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. వర్షాకాలం ప్రారంభమైనా కనీసం వీధి దీపాలు వేయకపోవడంతో ప్రజలు అంధకారంలో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే ట్రాక్ పక్కన ఉన్న ఓపెన్ నాలా మట్టితో నిండిపోవడం వల్ల విషసర్పాలు, పురుగులు ఇళ్లలోకి వస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను పార్టీ మారానని చెప్పుకుంటున్న స్థానిక ఎమ్మెల్యే.. బస్తీల్లో పర్యటించి ఇక్కడి నరకాన్ని చూడాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే సొంత లాభం కోసమే పార్టీ మారారు తప్ప, క్షేత్రస్థాయిలో రూపాయి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వీధి దీపాలను పునరుద్ధరించాలని, ఓపెన్ నాలాలోని మట్టిని తొలగించి, పెరిగిన జనాభాకు తగ్గట్టుగా కొత్త సివరేజ్ లైన్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే తక్షణమే స్పందించి యుద్ధప్రాతిపదికన సమస్యలను పరిష్కరించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు రాము యాదవ్, రాఘవేందర్ యాదవ్, జగదీష్, ప్రవీణ్, ఉప్పుల్ శ్రీను, సరిత మహేష్, రామస్వామి, శ్రీను, నరేష్, భీమరాయుడు, ఆనంద్, బాల్ రాజ్, అశోక్, దిలీప్ శేఖర్, రాజు, మోహన్, బొంబాయి రవి, వెంకటరమణ, సూరి, అనిల్, శ్రీకాంత్ చారి, నాని, అఖిల్, సింహాచలం, రాము, కృష్ణ తదితర స్థానిక నేతలు, కాలనీవాసులు పాల్గొన్నారు

Follow:
సోమవారం
జూన్ 15, 2026
సంపుటి : 2 సంచిక : 26
www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

https://epaper.vaarthavedhikasurya.com






## తార్నాక డివిజన్లో ఎస్ఐఆర్ కార్యక్రమం పై అవగాహన

**సికింద్రాబాద్, జూన్ 14(వార్త వేదిక సూర్య)**

మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ చింతల్ బస్తి పలు ప్రాంతాల్లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ పర్యటించి ఎస్ఐఆర్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు ఉన్నా వెంటనే సరిచేసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు చేసుకోవాలని పేర్కొన్నారు.

## 46 వ ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన తెలంగాణ స్టేట్ ప్రోటోకాల్ డ కో ఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, జూన్ 14 (వార్త వేదిక సూర్య):**




కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని మల్లంపేట్ పోచమ్మ ఆలయం సమీపంలో నిర్వహించిన 46వ ఉచిత వైద్య శిబిరాన్ని తెలంగాణ స్టేట్ ప్రోటోకాల్ డ కో ఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, మల్లంపేట్ కాలనీ వాసులు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మీడియా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కావలి గణేష్,పద్మారావు, మనోజ్ రెడ్డి, రేవంత్ రెడ్డి, గురవారెడ్డి, హరి, శ్రీనిధి, వాణి, మల్లంపేట్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# వర్షం పడిందా... పొంగిపోర్లే మురుగు నీరు



### చిన్న వర్షానికి వరదలా మురుగ నీరు

**కూకట్ పల్లి, జూన్ 14 (వార్త వేదిక సూర్య):**

ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ మూడవ తులసి నగర్ లో చిన్నపాటి వర్షానికే అక్కడి మ్యాన్ హోల్స్ నుండి మురుగునీరు వరదల కాలనీ రోడ్లను ముంచెత్తడంతో అక్కడి స్థానిక ప్రజలు మురుగునీటి వాసనలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బంది కలిగిస్తుందని స్థానికులు పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోతుంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తులసి నగర్ కాలనీకి ఎత్తులో ఉన్న వాంబే కాలనీ, తులసి నగర్,కాలనీ లు ఉండటం ,అక్కడి నుండి దిగువకు వచ్చే మురుగు నీటి పైప్ లైన్ పైపులు చిన్నవిగా ఉండడం, దిగువ ప్రాంతంలో ఉన్న మ్యాన్ హోల్ పై కప్పు మురుగునీటి ప్రవాహ ప్రెజర్ కు తెరుచుకోవడంతో రోడ్లపై మురుగునీరు వరదల ప్రవహిస్తుందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం వచ్చిన ప్రతిసారి ఇదే పరిస్థితి ఉంటుందని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఫలితం లేకుండా పోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైనేజీ పైప్ లైన్లు పైపులు చిన్నగా ఉండడంతో ఈ సమస్య వస్తుందని డ్రైనేజీ పైప్ లైన్లు పైపులు పెద్దవి వేసి డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని అధికారులు చెబుతున్నప్పటికీ ఫలితం శూన్యమని స్థానికులు వాపోతున్నారు. వర్షం పడిందంటే... నాలుగు ఐదు రోజులు ఆ రోడ్డు అంతా మురికి కూపంగా మారుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఐదు, ఆరు సంవత్సరాల క్రితం అప్పటి జనాభాకు అనుగుణంగా డ్రైనేజీ పైప్ లైన్ లో పైపులు చిన్నవి ఏర్పాటు చేయడం, అనంతరం కాలనీ విస్తరించి ఎన్నో కాలనీలలో నిర్మాణాలు రావడంతో నివాసాలు ఏర్పరుచుకున్న జనాభాకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఈ సమస్య జటిలింగా మారిందని స్థానికులు వాపోతున్నారు. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా డ్రైనేజీ పైపులైన్లు పైపులు పెద్దవి ఏర్పాటు చేసి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో కాలనీవాసులందరితో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని కాలనీ వాసులు అధికారులను హెచ్చరిస్తున్నారు.

## ఫతేనగర్ మాదిగ సంక్షేమ సంఘానికి నూతన సారథి ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా కొంగారి శివనందు ఎన్నిక



**బాలానగర్,జూన్ 14 (వార్త వేదిక సూర్య):**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్లో మాదిగ సమాజ అభివృద్ధి, సంక్షేమం, హక్కుల సాధన కోసం పనిచేస్తున్న మాదిగ సంక్షేమ సంఘానికి నూతన అధ్యక్షుడిగా కొంగారి శివనందు (నందు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డివిజన్ పరిధిలో నిర్వహించిన సంఘం ప్రత్యేక సమావేశంలో సభ్యులందరూ ఏకాభిప్రాయంతో ఆయన పేరును ప్రతిపాదించి అధ్యక్ష పదవికి ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ సమాజ అభ్యున్నతికి కృషి చేస్తున్న శివనందు నాయకత్వంలో సంఘం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మాదిగ సమాజానికి సంబంధించిన సమస్యల పరిష్కారం, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యా ప్రోత్సాహం, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై సంఘం మరింత ప్రభావవంతంగా పనిచేస్తుందని తెలిపారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొంగారి శివనందు మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలోని ప్రతి కుటుంబానికి సంఘం అండగా నిలిచేలా కృషి చేస్తానని, సభ్యుల సహకారంతో సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్తానని పేర్కొన్నారు. సమావేశంలో ఫతేనగర్ డివిజన్ మాదిగ సంక్షేమ సంఘం సభ్యులు, పెద్దలు, యువకులు, మహిళా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.




## శంషాబాద్ పోలీసుల మెరుపు దాడులు

### - గంజా, నిషేధిత పొగాకు ఉత్పత్తులపై ఉక్కుపాదం
### - ఇద్దరిపై కేసులు నమోదు

**రాజేంద్రనగర్, జూన్ 14 ( వార్త వేదిక సూర్య ) :**

యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు శంషాబాద్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. శంషాబాద్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఈగల్ టీమ్, నార్కోటిక్ డ్రగ్స్ నియంత్రణ బృందం సంయుక్తంగా పాలమాకుల, పెద్ద షాపూర్, ముచ్చింతల గ్రామాల పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కిరాణా దుకాణాలను పరిశీలించిన అధికారులు గంజా, నిషేధిత పొగాకు ఉత్పత్తులు, డ్రగ్స్ విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించారు. తనిఖీలలో పాలమాకుల గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్, రోహిత్ కుమార్ నిర్వహిస్తున్న కిరాణా దుకాణాల్లో భారీ మొత్తంలో నిషేధిత టొబాకో, గుట్కా ప్యాకెట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ప్రజారోగ్యానికి హానికరమైన ఈ నిషేధిత ఉత్పత్తులను విక్రయిస్తున్న వ్యక్తులపై పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజా, మత్తు పదార్థాలు, నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగుతుందని పోలీసులు స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా శంషాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, నిషేధిత గుట్కా, టొబాకో ఉత్పత్తులు, మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత భవిష్యత్తును దెబ్బతీసే ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు మరింత కఠినంగా ఉంటాయని తెలిపారు.

ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజా, డ్రగ్స్ లేదా నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాల గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శంషాబాద్ పోలీసుల ఈ చర్య స్థానిక ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడంతో పాటు అక్రమ వ్యాపారాలపై గట్టి హెచ్చరికగా చేశారు.

## ఆశ వర్కర్లకు ప్రతినెలా ఒకటవ తారీఖున పారిదోషకాలు చెల్లించాలి : సిఐటియు

**నాంపల్లి జూన్14(వార్త వేదిక సూర్య)**



నలగొండ జిల్లా నాంపల్లి మండలం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు నాంపల్లి మండల కేంద్రంలో నాంపల్లి సర్పంచ్ నక్క చంద్రశేఖర్ గారికి ఆశ వర్కర్స్ యూనియన్ నాంపల్లి మండల కేంద్రానికి చెందిన ఎదుళ్ళ సునీత ఎదుళ్ళ కవిత వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా

సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు 28 వేల మంది 20 సంవత్సరాల నుండి గ్రామీణ ప్రాంతాలలో ప్రజా ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల జీవితాలు బాధాకరంగా ఉన్నాయని సేవలందించిన కనీస వేతనాలు లేక టైం కు జీతాలు రాక పిల్లల చదివించుకోలేని స్థితి ఇల్లు గడవని స్థితిలో ఆశ వర్కర్లు ఇబ్బందులకు గురవుతున్న సేవలు చేస్తూనే కాలం గడుపుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు ప్రభుత్వాలు మారుతా ఉన్న కనీసం వచ్చే పారిదోషకం ప్రతినెలా ఒకటో తారీఖున వచ్చేటట్టుగా చూడటం లేదని ఆ వేతన ఆ వేతనమైన కనీసం ఫస్టు తారీకు వచ్చేటట్టుగా చూడాలని కనీస వేతనం ఆశ వర్కర్లకు 18000 ఇవ్వాలని అదేవిధంగా 2022 నుండి 2025 వరకు లెప్రసీ సర్వే మరియు పల్స్ పోలియో ఎలక్షన్ డ్యూటీ లో డబ్బులు ఇంతవరకు చెల్లించలేదు తక్షణమే పెండింగ్ డబ్బులు చెల్లించాలని ఇతర డిమాండ్లతో కూడిన వినతి పత్రం సర్పంచ్ గారికి ఇవ్వడం జరిగింది . ఈ సమస్యలు రాష్ట్ర కమిటీ ప్రజాప్రతినిధులకి అందరికీ ఇవ్వాలని ఒక నిర్ణయం చేసిందని సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు వెళ్తామని ఈ సందర్భంగా ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ జిల్లా కమిటీ సభ్యురాలు కోరే లలిత, ఎదుళ్ళ కవిత పాల్గొన్నారు

# నిరుపేదలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, పెన్షన్లు అందించాలి

### -- సీపీఐ నాయకుల డిమాండ్
### - ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటమే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం

**రాజేంద్రనగర్, జూన్ 14 ( వార్త వేదిక సూర్య ) :**




రాజేంద్రనగర్ మండలంలోని ఎర్రబోడ శాఖ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు పుస్తకాలు నర్సింగ్‌రావు, సీపీఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. సమావేశంలో ఎర్రబోడ శాఖ కార్యదర్శి, సహాయ కార్యదర్శులు, కార్యాలయ కార్యదర్శి జి. సత్యం, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా పుస్తకాలు నర్సింగ్‌రావు మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతే కమ్యూనిస్టు పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో అర్హులైన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎంతోకాలంగా ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న పేదల సమస్యను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు.అలాగే అర్హులైన వృద్ధులు, వికలాంగులు, వితంతువులు మరియు ఇతర సంక్షేమ పథకాల లబ్ధిదారులకు పెన్షన్లు మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించరాదని అన్నారు. సామాజిక భద్రత ప్రతి పౌరుడి హక్కు అని, పేదల సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో ప్రభుత్వం మరింత బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.

సీపీఐ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, పేదల సమస్యలు, సంక్షేమ పథకాల అమలులో జాప్యం వంటి అంశాలపై కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కాలనీల్లో నెలకొన్న తాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలు, రహదారుల దుస్థితి, వీధి దీపాల నిర్వహణ, పారిశుద్ధ్య సమస్యలు వంటి ప్రజా సమస్యలపై పార్టీ నాయకులు నిరంతరం స్పందించాలని సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేయడం ప్రతి పార్టీ కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసినప్పుడే పార్టీ మరింత బలోపేతం అవుతుందని నాయకులు తెలిపారు. గ్రామాలు, కాలనీల్లో ప్రజా సమస్యలపై నిరంతర ఉద్యమాలు నిర్వహిస్తూ పేద, బలహీన వర్గాల హక్కుల సాధన కోసం సీపీఐ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. సమావేశంలో స్థానిక సమస్యలు, పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు, ప్రజా ఉద్యమాల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. ప్రజల సమస్యల పరిష్కారమే పార్టీ ప్రధాన అజెండా అని, రాబోయే రోజుల్లో మరింత విస్తృతంగా ప్రజా పోరాటాలు చేపట్టాలని నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎర్రబోడ శాఖ నాయకులు, కార్యకర్తలు, పార్టీ సభ్యులు పాల్గొని పలు ప్రజా సమస్యలను నాయకుల దృష్టికి తీసుకు వచ్చారు. వాటి పరిష్కారానికి పార్టీ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులను కలిసి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

# దుబ్బాకలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం







**రామన్నపేట, జూన్ 14 ,(వార్తా వేదిక సూర్య) :**రామన్నపేట మండలందుబ్బాక గ్రామంలో ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ,భగత్ సింగ్ యూత్ దుబ్బాక ఆధ్వర్యంలో అక్షర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నల్గొండ వారి సహకారంతో ఈరోజు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని డాక్టర్ రాంబాబు,అనూష , గ్రామ సర్పంచ్ గట్టు నర్సింహ్మా, సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేషం ప్రారంభించారు. వైద్య శిబిరంలో బి.పి.,షుగర్ వైద్య పరీక్షలు,నిర్వహించారు.డాక్టర్లుజనరల్ సర్జన్, జనరల్ ఫిజిషయన్లు వైద్య సిబ్బంది వారి సేవలను అందించారు.డాక్టర్ రాంబాబు వారి నాన్న జ్ఞపకార్థం గ్రామ ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు.ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ భగత్ సింగ్ యూత్ సభ్యులు నిర్విరామంగా వైద్యులకు, ప్రజలకు వాలింటర్లుగా సేవలందించారు. అనారోగ్య సమస్యలున్న వారికి ఉచిత మందులు పంపిణీ చేసారు. అనంతరం గ్రామ సర్పంచ్,పెద్దలు వైద్యులకు సన్మానం చేశారు. గ్రామంలోని మెడికల్ రిప్రెజెంటేటివ్స్ కార్యక్రమంలో పాల్గొని తమ వంతు సహాయం మందులు అందించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గుండాల నరేష్,మండల అధ్యక్ష, కార్యదర్శులు శానాగొండ రాము,మెట్టు శ్రవణ్ లు,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, మాజీ సర్పంచ్ గుండాల నర్సింహా, శాఖ కార్యదర్శి గుండాల ప్రసాద్, టిఎస్ యుటిఎఫ్ మండల నాయకులు మేడి మధు బాబు,డివైఎఫ్ఐ గ్రామ నాయకులు కంబాలపల్లి మత్స్యగిరి, గుండాల అనిల్,గట్టు జ్యోతి బసు,దుబ్బాక గ్రామ పాలక వర్గం, డివైఎఫ్ఐ ,ఎస్ఎఫ్ఐ,భగత్ సింగ్ యూత్ నాయకులు, గ్రామ పెద్దలు యువతీ,యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.




# ఐఐటీలో సీట్ సాధించిన శ్రీనివాస రామానుజన్ హైస్కూల్ విద్యార్థి





**భువనగిరి రూరల్ జూన్ 14(వార్త వేధిక సూర్య ):-** ఇటీవల ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్ పరీక్షా ఫలితాలలో భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలోని శ్రీనివాస రామానుజన్ హైస్కూల్ విద్యార్థి తేజావత్ అఖిల్ నాయక్ ఆలిండియా ర్యాంక్ 1122 తో కేరళ రాష్ట్రంలోని డియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, పాలక్కడ్ లో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో సీటు సాధించాడు. అఖిల్నాయక్ వడపర్తిగ్రామంలోని శ్రీనివాస్ రామానుజన్ హైస్కూల్లో నర్సరీ నుండి పదవ తరగతి వరకు విద్యను అభ్యసించి పదవ తరగతిలో స్కూల్ టాపర్గా అట్లాగే ఇంటర్మీడియట్ ఫలితాలలో ఎంపీసీ విభాగంలో 983 మార్కులు సాధించి, ఐఐటీ అడ్వాన్స్ లో 1122 ర్యాంకు సాధించారు. దీంతో అఖిల్నాయక్ను ఆ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

# బడికి.. వేళాయే..

# నేటి నుంచి విద్యాసంస్థలు ప్రారంభం

**మోత్కూరు, జూన్ 14 ( వార్త వేదిక సూర్య);** వేసవి సెలవులు ముగిసి....బడికి వేళాయే సమయం ఆసన్నమైంది. ఏటా జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభమై ఏప్రిల్ 23 వరకు కొనసాగిస్తాయి. ఏప్రిల్ 24 నుండి 11 వరకు (49 రోజుల పాటు) విద్య సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం సెలవులు ప్రకటిస్తుంది...ఈ విద్యా సంవత్సరం జూన్ 12న ప్రారంభం కావాల్సి ఉండగా ఒక ప్రక్క ఎండలు తగ్గకపోవడంతో పాటు 12 తేదీ శుక్రవారం కావడం ఆ తదుపరి (రెండో శనివారం ) ఉండటంతో జూన్ 14 వరకు ప్రభుత్వం సెలవులను పొడిగించింది. సోమవారం నుంచి పాఠశాల ప్రారంభం కావడంతో ప్రభుత్వ, ప్రైవేట్ చదువుకుంటున్న విద్యార్థులు బరువైన పుస్తకాల మోతతో పాఠశాలలకు వెళ్లనున్నారు.



# ఉద్యోగ దరఖాస్తుల ఫీజును తగ్గించాలి

**- బీసీవిద్యార్థి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గడ్డం నర్సింహ్మా.**



**మోత్కూరు, జూన్ 14 ( వార్త వేదిక సూర్య):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ( టిజిపిఎస్సి ) ఉద్యోగాల దరఖాస్తుల ప్రాసెసింగ్ ఫీజును రూ 200 నుంచి 1000 పెంచడంతో నిరుద్యోగులపై త్రీవమైన భారం పడుతుందని పెంచిన ఫీజును వెంటనే తగ్గించాలని బీసీ విద్యార్థి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గడ్డం నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ నిరుద్యోగ యువత గత చాలాకాలం నుండి ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్నారని తెలిపారు. ఒకవైపున నోటిఫికేషన్లు లేకపోవడంతో అనేక ఖర్చులు పెట్టి కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకొని ఎదురుచూస్తున్న ఈ తరుణంలో టిజిపిఎస్సి అరకొర నోటిఫికేషన్లకు రూ 200నుంచి 1000 లకు పెంచడంతో నిరుద్యోగులపై అధిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. టిజిపిఎస్సి వేసిన ఏ ఈఈ 49 ఏఈఈ ఎలక్ట్రికల్ పోస్టులు కాలుష్య నియంత్రణ మండలి లో19 అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ పాఠశాల విద్యాశాఖలో 24 డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆర్ అండ్ బి 222 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. విగ్రహ ఉద్యోగాలకు ఒకేసారి కాకుండా వేర్వేరుగా నోటిఫికేషన్లు ఇవ్వడంతో అభ్యర్థులు ప్రతి దరఖాస్తుకు ఫీజులు చెల్లించాల్సి రావడంతో నిరుద్యోగ యువతపై భారం పడుతుందన్నారు. ఇప్పటికైనా టీజీపీఎస్సీ పెంచిన ఫీజులను వెంటనే తగ్గించాలని నర్సింహ్మా డిమాండ్ చేశారు.

# యూకే డిఫెన్స్ అకాడమీ విద్యార్థి కార్తీక్ 'అగ్నివీర్'గా ఎంపిక



**మహేశ్వరం జూన్ 14 వార్త వేదిక సూర్య :** నాగర్ కర్నూల్: ప్రతిష్టాత్మక ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లో యూకే డిఫెన్స్ అకాడమీ సరికొత్త విజయాన్ని నమోదు చేసింది. ఎన్మనబెట్ల గ్రామానికి చెందిన పి. గోవింద్ – యశోద దంపతుల కుమారుడు పాశం కార్తీక్ 'అగ్నివీర్ జీడీ' (+వఅవతీఘశ్రీ ఐబ్ఎ) ఉద్యోగానికి ఎంపికయ్యారు.ఒక సాధారణ కుటుంబం నుండి వచ్చి కార్తీక్ సాధించిన ఈ ఘనతపై అకాడమీ డైరెక్టర్ చంద్రయ్య, తల్లిదండ్రులు, తన సోదరుడు పి. సాయికుమార్ సంయుక్తంగా ప్రశంసలు కురిపించారు. కఠినమైన శిక్షణను పట్టుదలతో పూర్తి చేసి కార్తీక్ ఈ స్థాయికి చేరడం అకాడమీకే కాకుండా జిల్లా మొత్తానికి గర్వకారణమని డైరెక్టర్ చంద్రయ్య కొనియాడారు. దేశ రక్షణకు ఎంపికైన కార్తీక్‌ను గ్రామస్తులు ఘనంగా అభినందించారు.

# ఆశ వర్కర్లకు ప్రతినేలా ఒకటవ తారీఖున పారిదోషకాలు చెల్లించాలి

**నాంపల్లి జూన్14(వార్త వేదిక సూర్య) :** నలగొండ జిల్లా నాంపల్లి మండలం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు నాంపల్లి మండల కేంద్రంలో నాంపల్లి సర్పంచ్ నక్క చంద్రశేఖర్ గారికి ఆశ వర్కర్స్ యూనియన్ నాంపల్లి మండల కేంద్రానికి చెందిన ఎదుళ్ళ సునీత ఎదుళ్ళ కవిత వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా

సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు 28 వేల మంది 20 సంవత్సరాల నుండి గ్రామీణ ప్రాంతాలలో ప్రజా ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల జీవితాలు బాధాకరంగా ఉన్నాయని సేవలందించిన కనీస వేతనాలు లేక టైం కు జీతాలు రాక పిల్లల చదివించుకోలేని స్థితి ఇల్లు గడవని స్థితిలో ఆశ వర్కర్లు ఇబ్బందులకు గురవుతున్న సేవలు చేస్తూనే కాలం గడుపుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు ప్రభుత్వాలు మారుతా ఉన్న కనీసం వచ్చే పారిదోషకం ప్రతినెలా ఒకటో తారీఖున వచ్చేటట్టుగా చూడటం లేదని ఆ వేతన ఆ వేతనమైన కనీసం ఫస్టు తారీకు వచ్చేటట్టుగా చూడాలని కనీస వేతనం ఆశ వర్కర్లకు 18000 ఇవ్వాలని అదేవిధంగా 2022 నుండి 2025 వరకు లెప్రసీ సర్వే మరియు పల్స్ పోలియో ఎలక్షన్ డ్యూటీ లో డబ్బులు ఇంతవరకు చెల్లించలేదు తక్షణమే పెండింగ్ డబ్బులు చెల్లించాలని

ఇతర డిమాండ్లతో కూడిన వినతి పత్రం సర్పంచ్ గారికి ఇవ్వడం జరిగింది . ఈ సమస్యలు రాష్ట్ర కమిటీ ప్రజాప్రతినిధులకి అందరికీ ఇవ్వాలని ఒక నిర్ణయం చేసిందని సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు వెళ్తామని ఈ సందర్భంగా ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ జిల్లా కమిటీ సభ్యురాలు కోరే లలిత, ఎదుళ్ళ కవిత పాల్గొన్నారు



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సోమవారం
జూన్ 15, 2026
సంపుటి : 2, సంచిక : 26
Follow:




# శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న సుప్రీమ్ కోర్ట్ న్యాయమూర్తి





**యాదగిరిగుట్ట జూన్ 14 (వార్త వేదిక సూర్య) :** సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీ పమిడి ఘంటం శ్రీ నరసింహ, శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న గౌరవ న్యాయమూర్తికి ఆలయ అధికారులు, ప్రధాన అర్చకులు పూర్ణ కుంభం తో సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకులు, వేదపండితులు వేదాశీర్వచనం అందించి, తీర్థ ప్రసాదాలు సమర్పించారు. అనంతరం అనువంశిక ధర్మకర్త శ్రీ బి నరసింహమూర్తి స్వామివారి ప్రసాదం, చిత్రపటం అందజేశారు. ఆలయ ప్రాంగణంలో కొంతసేపు గడిపిన న్యాయమూర్తి, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులతో మాట్లాడారు. దర్శనం అనంతరం ఆలయ అభివృద్ధి, నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.

శ్రీ లక్ష్మి నర్సింహా స్వామివారిని దర్శించడం తమ అదృష్టమని అన్నారు.

# పాల ఉత్పత్తిదారుల చైర్మెన్‌గా లక్ష్మీ నర్సింహ్మారెడ్డి ఎన్నిక



**మోత్కూరు, జూన్ 14 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని పాటిమట్ల గ్రామంలోని పాల కేంద్రంలో ఆదివారం జరిగిన ఎన్నికల్లో చైర్మెన్ గా రచ్చ లక్ష్మీనర్సింహ్మా రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా కొమ్మూరి కర్ణాకర్ రెడ్డి, దండబోయిన మధు,దొండ రాములు, బండ వెంకట్ రెడ్డి, బండ నర్సిరెడ్డి, మోతే రాధాకృష్ణన్ రెడ్డి, బండి యాదయ్య,గజ్జి గంగమ్మ, చింత సోమక్కలు ఎన్నికయ్యారని నూతన చైర్మెన్ లక్ష్మీ నర్సింహ్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# రక్తదాతలను ప్రోత్సహించిన సామాజిక సేవలకు గవర్నర్ అవార్డులు



**మోత్కూరు, జూన్ 14 ( వార్త వేదిక సూర్య):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రక్తదాన శిబిరాలలో రక్తదాతలను ప్రోత్సహించడంలతోపాటు రక్తదాన శిబిరాలు నిర్వహించడంలో జిల్లాలో ముందు నిలిచిన సామాజిక సేవలను, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులను ఆదివారం ప్రపంచ రక్త దాతల దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ రాజభవన్ లో నిర్వహించిన రెడ్ క్రాస్ రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రధానోత్సవంలో రాష్ట గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. అత్యధిక రక్తదాతలను ప్రోత్సహించిన డాక్టర్ చల్లా జయశ్రీ, పోలీస్ శాఖ సంస్థ ఆధ్వర్యంలో అత్యధిక రక్తదాన శిబిరాలు నిర్వహించిన అడిషనల్ ఎస్పీ బి.వినోద్ కుమార్ లను గవర్నర్ అభినందించి, అవార్డులు అందజేశారు ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ రక్తదానాలను ప్రోత్సహించి ,ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటునందుకు జిల్లా రెడ్ క్రాస్ సంస్థ సేవలను అభినందించారు. మత్తు పదార్థాలు లేని భారత దేశంగా, టీ.బి రోగులు లేని భారత్ గా తీర్చిదిద్దాలని గవర్నర్ పిలుపునిచ్చారు. పేదలైన ఎక్కువ వారే టీబీ రోగంతో బాధపడుతున్నారని,వారికి తోటి వారిగా ఆర్థిక సాయం చేసి ఆదుకొని , రోగ విముక్తులను చేయాలని గవర్నర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మెన్ దాన కిషోర్ , పోలీస్ ఉన్నతాధికారి మహేష్ భగవత్, జనరల్ సెక్రెటరీ శ్రీరాములు ,ట్రెజరర్ శ్రీనివాసరెడ్డి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మెన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, వైస్ చైర్మెన్ డి.డి.బాలాజీ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రావుల మహేందర్ రెడ్డి, డివిజన్ చైర్మెన్ సద్ది వెంకట్ రెడ్డి,జిల్లా డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గంగాపురంలో వైభవంగా శ్రీశ్రీశ్రీ కోట మైసమ్మ తల్లి పండుగ



**వలిగొండ :జూన్ 14 ( వార్తావేదిక సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గంగాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ కోట మైసమ్మతల్లి పండుగ వేడుకలను ఆలూరు భగవంతరెడ్డి కుమార్తెలు ఆధ్వర్యంలో వేద పండితుల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు జరిపి ప్రత్యేక పూలతో అందంగా అలంకరించారు. కోట మైసమ్మ తల్లి అమ్మవారు ఎంతో మహిమ కలిగి ఉన్నదని భక్తులు కోరిన కోరికలు తీర్చే ఈ అమ్మవారి ప్రత్యేక గుర్తింపు ఉ ందన్నారు. గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ముక్కులు చెల్లించుకుని నైవేద్యాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అడ్డెడు ముత్యాలు ఆరబోసిన పాతి



**మోత్కూరు, జూన్ 14( వార్త వేదిక సూర్య );** డిజిటల్ యుగంలోకి తీస్తున్న ఈ కాలంలో ఒకప్పటి గ్రామీణ జీవన విధానం ప్రధానంగా కొలతల సంస్కృతి నెమ్మదిగా జ్ఞాపకాల గర్భంలో కలిసిపోతున్నాయి. అప్పట్లో వాడిన కొలత పాత్రలు వంటి పేర్లు వాటి వెనుకాల ఉన్న జీవన విధానం, ఇవన్నీ నేటి తరానికి కొత్తగానే అనిపిస్తున్నాయి. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాల ఆనందం, ఆప్యాయతలే ఆస్తిగా భావించిన రోజులు, చెమట చిందించి, సంపాదించిన ధాన్యమే సంపద పై కంటే పరస్పర బంధాలు, మనుషులు పెద్దవిగా నిలిచిన కాలం అది వ్యవసాయం ప్రధాన ఆదాయం కావడంతో పని చేసిన ప్రతిఫలం కూడా ధ్యానంగానే అందుకనే సాంప్రదాయం ఉండేది. వడ్లు, జొన్నలు, సజ్జలు, కంకులు, బొబ్బర్లు వంటి ధాన్యాలను కొలిచేందుకు ప్రత్యేకమైన ఇనుప పరికరాలమాను ఉండేవి. ఈ కొలతలే ఆ రోజుల్లో జీవన రీతిని నిర్ణయించేవి. తవ్వెండు, మానేడు ఉమ్మడి కుటుంబాలలో అందరికీ సరిపడేలే వంటలు చేసేవారు. సాధారణంగా రెండు పూటల కోసం వండిన ఆహారాన్ని సేరులుగా పరిగణించి కొలిచేవారు. రెండు షేర్లు కలిసే మానేడుగా వాలేది. ఈ కొలతలతోనే కుటుంబ అవసరాలు పని వారికే ఇవ్వవలసిన ధాన్యం అన్ని లెక్కించేవారు. ఈ పాత కొలతల కేసుల పదాలుగా మాత్రమే మిగిలిపోకుండా వాటి వెనుక ఉన్న సంస్కృతి, ఇనుప బంధాలను కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఈ విలువలను కొత్త తరానికి అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలి.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- జ్ఞాపకాలను నెమరవేసుకున్న**

**2011-12 బ్యాచ్**



**మోటకొండూరు,జూన్ 14 (వార్త వేధిక సూర్య):-** మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన వేడుకలు అత్యంత వైభవంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగాయి. స్థానిక మానస విద్యా మందిర్ పాఠశాలకు చెందిన 2011-12 విద్యాసంవత్సరం బ్యాచ్ విద్యార్థులంతా ఒకచోటుకి చేరి తమ పాత జ్ఞాపకాలను, మధురానుభూతులను నెమరవేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల నిర్వాహకులు సామా భూపాల్ రెడ్డి,నిమ్మ శేఖర్ రెడ్డ, మరియు ప్రముఖ బి ఏం అర్ ఎస్ విద్యాసంస్థల అధినేత బొప్పిడి మల్లారెడ్డి హాజరయ్యారు. తాము ఈరోజు ఈ స్థాయిలో ఉ ండటానికి కారణమైన గురువులను విద్యార్థులు భక్తిశ్రద్ధలతో స్మరించుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ప్రియతమ ఉ పాధ్యాయులు మదర్ వెంకటేశం, సంతోష్, ఆనంద్, నరసింహ, లత, నిర్మల విద్యార్థులంతా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి, గురువందనం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. పాత విద్యార్థులంతా ఒకే వేదికపైకి రావడం ఆనందంగా ఉందంటూ, వారంతా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు.పదేళ్ల క్రితం నాటి స్కూల్ రోజులను గుర్తుచేసుకుంటూ విద్యార్థిని, విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు శివరాజ్ గౌడ్, వినయ్ రాజు, సునీల్, వినయ్, మధు, స్రవంతి, పుష్పలత, శ్రీవాణి, మాధవి, శ్రావణి, లావణ్య, కళ్యాణి తదితరులు పాల్గొని పాత స్నేహితులతో కలిసి సందడి చేశారు.

# 18 దీపాలతో పెద్దమ్మ తల్లికి అలంకరణ



**మోత్కూరు, జూన్ 14 (వార్త వేదిక సూర్య):** అధిక జేష్ఠ మాస అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గల శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పారునంది లక్ష్మణమూర్తి శర్మ 18 దీపాలతో పెద్దమ్మ తల్లికి ప్రత్యేక అలంకరణ చేసి అమ్మవారిని పూలమాలలతో అందంగా అలంకరించారు. వేదమంత్రాలు పటిస్తూ అమ్మవారికి అభిషేకం, అర్చన,కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన కొత్తకొండ మంజుల భాస్కర్ దంపతులు, కుమారులు అఖిల్ కుమార్, నాగ సాయి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**